# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం - మహబూబాబాద్

శుక్రవారం। 03 । నవంబర్ । 2023 । పేజీలు : 11




# అరాచకాలకు, అవినీతికి ఖమ్మం నిలయం

- సామాన్యులు బతకలేని పరిస్థితి దాపురించింది
- ఆర్యవైశ్యులకు, ముస్లిలకు, అన్ని వర్గాలకు అందగా ఉంటా
- మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు
- మేకవన్నె పులి పువ్వాడ అజయ్ : పొంగులేటి విమర్శ

11లో





## 5న కొత్తగూడెం, ఖమ్మంలో
# కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ

- ఇప్పటి వరకు జరిగిన 3 సభలు విజయవంతం
- నోటిఫికేషన్ రాకముందే కత్తులు దింపుతున్నారు...
- మీడియా సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**ఖమ్మం, నవంబర్ 2(మనం బ్యూరో):** ఈ నెల 5న కొత్తగూడం, ఖమ్మం జిల్లా కేంద్రాల్లో జరిగే కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని మంత్రి, బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఖమ్మంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో గురువారం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు జరిగిన మూడు సభలు విజయవంతమయ్యాయని అన్నారు. ప్రజా ఆశీర్వాద సభలతో ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి ఉన్న నాడి తెలుస్తోందన్నారు. సభా ప్రాంగణం నుండి కేసీఆర్ అడిగిన ప్రతి ప్రశ్నకు అనూహ్య స్పందన లభించిందన్నారు. కేసీఆర్ మీద ప్రేమ ప్రజల్లో ఆవగింజ అంతైనా తగ్గలేదన్నారు. ఆయన సభకు ప్రజలు స్టేడియంలో ఎంత మంది ఉన్నారో, సభా ప్రాంగణం బయట కూడా అంతే మంది ఉన్నారన్నారు. 5న జరిగే కొత్తగూడెం, ఖమ్మం సభలను విజయవంతం చేయాలని కోరారు. ప్రజలు త్వరగా సభా ప్రాంగణానికి చేరుకోవాలని 11లో..

# నేటి నుండి నామినేషన్లు

### పది తేదీ వరకు స్వీకరణ : ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం 3 గంటలు.. ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి



**ఖమ్మం, నవంబర్ 2(మనం బ్యూరో):** నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం నుండి ప్రారంభం కానుంది. ఈ నెల 10 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు తీసుకుంటారు. ఈ మేరకు రెండు జిల్లాల్లోనూ ఏర్పాట్లు పూర్తి చేశారు.

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం నుండి ప్రారంభం కానున్న నామినేషన్ల ప్రక్రియకు రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్, ఖమ్మం రూరల్ తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను, నామినేషన్ ఫారాలు, అభ్యర్థులు తప్పనిసరిగా సమర్పించాల్సిన ధ్రువపత్రాలు, ఎన్నికల నిబంధనల ప్రకారం రిటర్నింగ్ అధికారి పాటించవలసిన నియమ, నిబంధనలు, హెల్ప్ డెస్క్ ,ఆన్లైన్ నామినేషన్ల స్వీకరణ వివరాలు, తదితర అంశాల ఏర్పాట్లపై రిటర్నింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ వివిధ అంశాలపై వారి అవగాహనను పరిశీలించారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థులు, ప్రతిపాదకుల కోసం చేపట్టిన సౌకర్యాలు, త్రాగునీరు, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. భద్రతా ఏర్పాట్ల గురించి పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి సూచనలు చేశారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పూర్తిచేయాలని, అభ్యర్థులు నామినేషన్ల సమర్పించే సమయంలో వారికి ఏదైనా సందేహాలు తలెత్తితే వాటిని నివృత్తి చేయడంతో పాటు, ఎలాంటి పొరపాట్లు లేకుండా నామినేషన్లు సమర్పించే విధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రిటర్నింగ్ అధికారుల గదులతో పాటు, హెల్ప్ డెస్క్, వేచియుండు గది, సహాయ వ్యయ పరిశీలకుల గది, రికార్డులను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు.

# భద్రాద్రి జిల్లాలో నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లూ పూర్తి

జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల..5లో..

# బిజెపి అభ్యర్థుల ప్రకటన

### మూడు నియోజకవర్గాలకే అభ్యర్థులు మరికొన్ని పెండింగ్



నున్నా రవికుమార్



నంబూరి రామలింగేశ్వరరావు



పొడియం బాలరాజు

**ఖమ్మం, నవంబర్ 2(మనం న్యూస్) :** బిజెపి తన మూడో లిస్టులో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మూడు నియోజకవర్గాలకే అభ్యర్థులను ప్రకటించింది. పాలేరు, సత్తుపల్లి, పినపాక నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించి ఖమ్మం, మధిర, వైరా, అశ్వారావుపేట, కొత్తగూడెం నియోజకవర్గాలకు పెండింగ్‌లో ఉంచింది. తొలి విడతలో భద్రాచలం, ఇల్లందు నియోజకవరాగలకు అభ్యర్థులను ప్రకటించింది. మూడో విడతలో పాలేరుకు నున్నా రవికుమార్, సత్తుపల్లికి నంబూరి రామలింగేశ్వరరావు, పినపాకకు పొడియం బాలరాజు పేర్లు ప్రకటించింది.

# భద్రాద్రిలో ముక్కోణపు పోటీ

## పోటీకి కమ్యూనిస్టులు రెడీ – టిడిపి ఓటు బ్యాంక్ కాంగ్రెస్‌కు అనుకూలించేనా..!









**భద్రాచలం, నవంబర్ 2(మనం న్యూస్):** భద్రాచలం నియోజకవర్గంలో కమ్యూనిస్టులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ముక్కోణపు పోటీ రసవత్తరంగా మారనుంది. మొదట బీఆర్ఎస్ పొత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేసిన కమ్యూనిస్టులకు అధికార పార్టీ నుంచి నిరాశే ఎదురైంది. తర్వాత కాంగ్రెస్తో సై అనడానికి సిద్ధం అయినా... ఆ పార్టీ నుంచి ఇంతవరకు ఆహ్వానం లేదు. దీంతో సీపీఐ, సీపీఎంలు కలిసి పోటీ చేయడానికి సిద్ధం అయ్యాయి. బీఆర్ఎస్తో జత కడితే భద్రాచలం సీటు తమదే అని భావించిన సీపీఎంకు నిరాశ మిగిల్చింది. కాంగ్రెస్తో దోస్తీ కుదిరితే కాంగ్రెస్ అభ్యర్థికి సపోర్ట్ చేసి, భద్రాచలం స్థానాన్ని త్యాగం చేయడానికి కూడా సిద్ధపడ్డారు. కానీ కాంగ్రెస్ సైతం పొత్తులపై స్పష్టమైన ప్రకటన చేయకపోవడంతో కమ్యూనిస్టులు తమకు బలం ఉన్న స్థానాల్లో పోటీ చేయడానికి సిద్ధం అయ్యాయి. అందులో భాగంగానే భద్రాచలం అసెంబ్లీ స్థానం నుంచి సీపీఎం అభ్యర్థి కారం పుల్లయ్యను బరిలో నిలుపనున్నారు. దీంతో భద్రాద్రిలో ముక్కోణపు పోటీ అనివార్యంగా మారింది.

భద్రాచలం నియోజకవర్గంలో కమ్యూనిస్టులు, కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య ముక్కోణపు పోటీ రసవత్సరంగా మారనుంది. మొదట బీఆర్ఎస్ పొత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేసిన కమ్యూనిస్టులకు అధికార పార్టీ నుంచి నిరాశే ఎదురైంది. తర్వాత కాంగ్రెస్ సై అనడానికి సిద్ధం అయినా... ఆ పార్టీ నుంచి గురువారం వరకు ఆహ్వానం. లేదు. దీంతో సీపీఎంలు పోటీ చేయడానికి సిద్ధం అయ్యాయి. అందులో భాగంగానే భద్రాచలం అసెంబ్లీ స్థానం నుంచి సీపీఎం అభ్యర్థి కారం పుల్లయ్యను బరిలో నిలుపుతున్నారు. దీంతో భద్రాద్రిలో ముక్కోణపు పోటీ అని వార్యంగా మారింది.బీఆర్ఎస్ పార్టీకి ప్లస్ 2018ఎన్నికలలో ప్రస్తుతఎమ్మెల్యే పొదెం వీరయ్య మహాకూటమి తరపున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. కాంగ్రెస్,టీడీపీ, సీపీఐ మహా కూటమిలో ఉండగా, సీపీఎం, టీఆర్ఎస్ ఒంటరిగా పోటీ చేశాయి. ఈ ఎన్నికలలో మహాకూటమి తరపున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వీరయ్య 47,746 ఓట్లతో విజయం సాధించగా, టీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు 35,961 ఓట్లు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. ఒంటరిగా సీపీఎం అభ్య ర్థిగా పోటీ చేసిన డాక్టర్ మీడియం బాబురావుకు14.228ఓట్లు లభించాయి. గత ఎన్నికలలో మహాకూటమిలో భాగస్వామ్యంగా ఉన్న సీపీఐ ఈసారి ఎన్నికల్లో సీపీఎంతో కలిసి పోటీ చేస్తుందా లేదాఅనేది తెలియాల్సి ఉంది. తెలంగాణలో ఈసారి టిడిపి ఎన్నికలకు దూరంగా ఉంది . తెలంగాణలో టిడిపికి ప్రతి నియోజకవర్గంలో బలమైన ఓటు బ్యాంకు కలిగి ఉంది .సీపీఐ ఓటు బ్యాంకు సీపీఎంకు కలుస్తుంది. సీపీఐకి నియోజకవర్గంలో 15వేల నుంచి 20వేల ఓట్లు ఉండగా, టీడీపీకి 10వేలు పైగా ఓటు బ్యాంకు ఉంది. కాంగ్రెస్ కు రాష్ట్రవ్యాప్తంగా టిడిపి బైక్ నుంచి మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. టీఆర్ఎస్ గత ఎన్నికల్లో, ఇప్పు డు కూడా ఒంటరిగా పోటీ చేస్తుండటంతో అధి కార ఓటు బ్యాంకు చీలే అవకాశం లేదు. గతంతో పోల్చు కుంటే బీఆర్ఎస్ బలపడిందనే చెప్పాలి. కమ్యూ నిస్టులు బరిలో ఉంటే బీఆర్ఎస్‌ను విజయానికి దగ్గర చేసినట్లేనని పేర్కొంటున్నారు..టిడిపి పోటీ చేయటం వలన కాంగ్రెస్కు కలిసివచ్చే అంశం....తెలుగుదేశం పార్టీ తెలంగాణలో పోటీ నుంచి తప్పుకోవడంతో టిడిపి ఓట్ బ్యాంక్ కాంగ్రెస్ పార్టీ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కు బలమైన క్యాడర్ కలిగి ఉంది. ఇటీవల తుమ్మల నాగేశ్వరావు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయినా సంగతి తెలిసిందే. టిడిపి పవర్ బ్యాంక్ తో పాటు తన సామాజిక వర్గం కూడా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఓటును బదిలీస్తారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**దమ్మపేట, నవంబర్ 1(మనం న్యూస్):** దమ్మపేట మండలంలోని నాగుపల్లి మరియు దమ్మపేట మందలపల్లి గ్రామాల్లో ఆయిల్ పామ్ ఫైనల్ ఇన్స్పెక్షన్ నందు సహాయ వ్యవసాయ సంచాలకులు అఫ్జల్ బేగం తనిఖీలు నిర్వహించారు. మండలంలో వానకాలం 2023-24 గాను 4000 ఎకరాలలో 500 మంది రైతులు కొత్తగా పామాయిల్ సాగు వైపు వెళ్ళటం జరిగింది. వీరికి ప్రభుత్వం నుంచి అందే సహకారం కొరకు మొక్కలను రైతులు సాగు చేశారా లేదా అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎస్ చంద్రశేఖర్ రెడ్డి వ్యవసాయ విస్తీర్ణ అధికారులు యం.దీప్తి ,రవీందర్రావు ,వినోద్ బాబు ఆయిల్ ఫెడ్ కంపెనీ ప్రతినిధులు సతీష్, అప్పారావు మరియు రైతులు పాల్గొన్నారు.

## సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రారంభం



**మధిర,నవంబర్2(మనం న్యూస్):** మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ వారి ఆధ్వర్యంలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలను కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మధిర పరిధిలో గల అమరావతి టెక్స్టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ( కనకదుర్గ కాటన్ మిల్ దెందుకూరు) నందు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వరంగల్ బ్రాంచ్ వారి ద్వారా సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలియజేశారు వ్యవసాయం మార్కెట్ కమిటీ మధిర వారు. పత్తి అమ్ముకొనుటకు వచ్చే రైతులు తేమ శాతం 8 నుండి 12 శాతం వరకు ఉండే విధంగా చూసుకొని తీసుకొని రావాల్సిందిగా తెలియజేశారు. పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకొని వచ్చే రైతు ఆధార్ కార్డు జిరాక్సు 2 ,పాస్ బుక్ 3, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ తీసుకొని కొనుగోలు కేంద్రానికి రావలసిందిగా తెలియజేశారు. ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకొని సంబంధిత రైతులే సెంటర్కు వచ్చి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర 7020/-రూపాయలు క్వింటాలకు వర్తించే విధంగా అమ్ముకోగలరు. ఈ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వారిలో సీసీఐ కాటన్ పర్సంటేజ్ ఆఫీసర్ (బయ్యర్) కొట్టే శ్రీనివాస్ రావు మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ మధిర ప్రత్యేక శ్రేణి కార్యదర్శి కే చంద్రశేఖర్ , రైతులు పాల్గొన్నారు. రైతు సోదరులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా ప్రథమ శ్రేణి కార్యదర్శి వ్యవసాయం మార్కెట్ కమిటీ మధిర వారు తెలియజేశారు.

# కొత్తగూడెం సిపిఐ పార్టీలో ముసలం

## – కూనంనేనికి ఊహించని షాక్ – పార్టీ నాయకత్వ పోకడలపై గళమెత్తిన కామ్రేడ్లు



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 2 (మనంప్రతినిధి):** ఓవైపు కాంగ్రెస్ పార్టీతో పొత్తులకోసం సిపిఐ రాష్ట్ర నాయకత్వం పాకులాడుతున్న నేపథ్యంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీకి చెందిన 8 మంది సిపిఐ వార్డ్ కౌన్సిలర్లు అధిష్టానానికి షాక్ ఇచ్చారు. పొత్తులలో సిపిఐకు కొత్తగూడెం సీటు కేటాయించి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు టికెట్ కేటాయిస్తే, తాము సిపిఐకు రాజీనామా చేస్తామంటూ కూనంనేనికి షాక్ ఇచ్చారు. దీనికి సంబంధించి గురువారం కొత్తగూడెం మున్సిపాల్ కౌన్సిలర్ల రహస్య సమావేశం నిర్వహించారు . కొత్తగూడెం సీటు కూనంనేని సాంబశివరావుకు కాకుండా బిసి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి సాబీర్ పాషాకి కేటాయించాలని తీర్మానించారు. సీపీఐ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, మాజీ ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు కు పొత్తులో సీటు వచ్చినా, లేదా పార్టీ తరపున పోటీచేసినా సిపిఐ పార్టీకి మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని హెచ్చరించారు. ఈమేరకు వారు రహస్య సమావేశం అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఓట్ల కోసం, సీట్ల కోసం ,పదవుల కోసం, వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడు కాకపోతే వీడు, వీడు కాకపోతే వాడు అని ప్రవర్తిస్తూ చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలను విస్మరించిన రాష్ట్ర పార్టీ నాయకుల తీరును నిరసిస్తూ ఎనిమిది మంది కౌన్సిలర్లు, జిల్లా నాయకులు రాష్ట్ర పార్టీ నాయకత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, కొత్తగూడెం నియోజకవర్గం సీటును బీసీ నాయకుడైన ఎస్ కే షాబీర్ పాషాకు ఇవ్వకపోతే రాజీనామా చేస్తామని అల్టిమేటం జారీ చేశారు. గత మునుగోడు ఉప ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీలు అనుసరించిన పొత్తుల నాటినుండి, సామాన్య కార్యకర్తలు రాష్ట్ర నాయకత్వ పోకడలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు. విమర్శకులు కూడా వామపక్ష పార్టీలు అనుసరిస్తున్న విధానాలపై పెదవి విరిచారు. ఈ నేపథ్యంలో కొత్తగూడెం మున్సిపల్ కౌన్సిలర్లు బహిరంగంగానే రాష్ట్ర పార్టీ నాయకత్వానికి రాష్ట్ర పార్టీ కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు వ్యతిరేకంగా అల్టిమేటం జారీ చేయడం గమనార్హం. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ,ఎర్రజెండాను మసకబారింపజేస్తున్నా రాష్ట్ర కార్యదర్శి తీరుపై అసహనం వ్యక్తం చేశారు .ప్రజా సమస్యలను ప్రజా పోరాటాలను విస్మరించి పదవుల కోసం ప్రాకులాడడం కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకమని సూటిగా విమర్శించారు .అలనాటి భారత కమ్యూనిస్టు పార్టీ యోధులు, నిరాడంబరంగా తాము సంపాదించిన భూములను పేద ప్రజలకు పంచితే, నేటి నాయకులు సీట్లు కోసం తమ సొంత స్వార్ధ ప్రయోజనాల కోసం పార్టీని బ్రష్టు పట్టించే విధంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువ నాయకుడు ప్రజల నోట్లో నాలుకైన సాబీర్ పాషా కు కొత్తగూడెం సీటు కేటాయిస్తే విజయం సాధించడమే కాకుండా పార్టీ మరింతగా బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కొత్తగూడెం టౌన్ కార్యదర్శి, సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై శ్రీనివాస్ రెడ్డి, ఆటో యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ కంచర్ల జములయ్య, పట్టణ సహాయ కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి, 11వ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు, ఒకటో వార్డు కౌన్సిలర్ బోయిన విజయకుమార్, 18వ వార్డు కౌన్సిలర్ సిపిఐ పట్టణ నాయకులు పోలోజు సత్యనారాయణ చారి, ఏఐటియుసి టౌన్ కార్యదర్శి నేరెళ్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## చెక్ పోస్ట్ లను పరిశీలించిన ఎక్సైజ్ అధికారి జి.నాగేంద్ర రెడ్డి

**ఎర్రుపాలెం, నవంబర్2(మనం న్యూస్):** తెలంగాణా అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా, ఖమ్మం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి జి. నాగేంద్ర రెడ్డి ఎర్రుపాలెం మండలం లోని మీనవోలులో గల గెజిట్ సీరియల్ నెంబర్ 82, మంజీర మద్యం షాపు లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మద్యం షాపులలో మద్యం అమ్మకాలు లైసెన్స్ రూల్స్ ప్రకారం చేయాలని తెలిపారు లేనిచో కఠిన చర్యలు తీసుకొనగలమని తెలిపారు అదే విధంగా తెలంగాణా మరియు ఆంధ్ర రాష్ట్ర సరిహద్దుల్లోని ఎర్రుపాలెం మండల పరిధిలో గల రాజుపాలెం సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద మరియు బోనకల్ మండల సరిహద్దు చెక్ పోస్టులలో తనిఖీ నిర్వహించారు. అదే విధంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అక్రమ మద్యం అమ్మకాలు,నల్ల బెల్లం, పటిక, గంజాయి రవాణా సంబంధిత ఎక్సైజ్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా మధిర ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం ప్రసాద్ కు తగు సూచనలు చేశారు. ఈ తనిఖీలలో సబ్ ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్ మరియు శార్వాణీ, సిబ్బంది సిహెచ్ గోపి, షేక్ రియాజ్ ,షేక్ ముస్తఫా పాల్గొన్నారు.

# జంట నగరాలకు దీటుగా ఖమ్మం అభివృద్ధి..

...అభివృద్ధి కొనసాగింపుకై నన్ను గెలిపించండి.. ...ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ



**ఖమ్మం, నవంబర్ 2(మనం న్యూస్):** ఖమ్మం నగరం 45వ డివిజన్ నందు ఖమ్మం కెమిస్ట్ డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన యువ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం నగరాన్ని జంట నగరాల ధీటుగా అభివృద్ధి చేశానని, అభివృద్ధి కొనసాగింపుకై తనను గెలిపించాలని కోరారు. ఖమ్మంలో అరాచక శక్తులను అణగదొక్కి అభివృద్ధి పదం వైపు నడిపించాలని, నగరంలో నేటి వరకు ఎలాంటి వసూళ్లు, చందాలకు పాల్పడకుండా బెదిరింపులు లేకుండా ఖమ్మం శాంతి భద్రతలకు నిలయంగా మార్చామని అన్నారు. గత 40 సంవత్సరాలుగా జరగని అభివృద్ధి నేను నాలుగు సంవత్సరాల కాలంలో చేసి చూపించానని, నగర్ ప్రజలు భయపడాల్సిన పని లేకుండా చేశామన్నారు. రాజకీయ వలస పక్షులు వస్తుంటాయి.. పోతుంటాయి అటువంటి వారిని ఏమరపాటున నమ్మితే జరుగుతున్న అభివృద్ధి ఆగిపోయే ప్రమాదం ఉందని అటువంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అభివృద్ధి పైవు ఉండి గెలిపించాలని, అందుకు బిఆర్ఎస్ పార్టీ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు పారుపల్లి రమేష్, హరిగోపాల్, రమణ, కృష్ణరెడ్డి, చరణ్, నవీన్, నంద, మౌలాలి, సాహు, నర్సింహారావు, కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస రావు, ఆఖిల అధ్యక్ష, కార్యదర్శులు, మెడికల్ రిప్రజెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# బిఆర్ఎస్ గెలుపుఅభివృద్ధి కి మలుపు

### 30వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో ఆర్జేసి కృష్ణ



**ఖమ్మం, నవంబర్ 2(మనం న్యూస్):** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అది అభివృద్ధి కి మలుపు గా మారుతుందని ఆపార్టీ సీనియర్ నాయకులు,అసెంబ్లీ ఎన్నికల జిల్లా సమన్వయ కర్త గుండాల కృష్ణ పేర్కొన్నారు. పార్టీ ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ 30వ డివిజన్ కార్పొరేటర్ ముక్కాల కమలమ్మ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని గడప గడపకు తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతంలో జరగని అభివృద్ధి జరిగిందన్నారు.రాష్ట్రం లో మరింత అభివృద్ధి కొనసాగేందుకు మెజారిటీ ఎం.ఎల్. ఎ.ల మద్దతు అవసరమని అన్నారు.దీనికోసం ఖమ్మం ఎం.ఎల్. ఎ.గా పోటీ చేస్తున్న అజయ్ ని గెలిపించి బిఆర్ఎస్ పార్టీ మూడవ సారి కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసేలా ప్రజలు అండగా ఉండాలని అభ్యర్థించారు.తద్వారా రాష్ట్రం తో పాటు ఖమ్మం నియోజక వర్గం కూడా మరింత అభివృద్ధి చెందుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ముక్కాల రాజేష్, గౌరోజు వసంతబాబు, వడ్డే వినోద్, నిగడాల కొండలరావు, కట్లరవి, నూనె నందు, దారావత్ నరేష్, మిట్టపల్లి మల్లిఖార్జున్, పార్టీ అనుబంద యువజన సంఘం నగర ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్ పాల్గొన్నారు.

# సురేష్ అన్నా మీ సహకారం కావాలి

– మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు కోరిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి – పొత్తుల మేరకే తమ పార్టీ మద్దతు ఉండబోతోంది : దండి సురేష్



**ఖమ్మం రూరల్, నవంబర్ 2(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కమిటీ కో–చైర్మన్ , పాలేరు ఎమ్మెల్యే అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఏదులాపురం గ్రామంలోని ఆయన నివాసం వద్దకు వెళ్లి మీ పార్టీ మద్దతు తనకి ఇవ్వాలని కోరారు. సిపిఐ పార్టీ గెలుపోటములను నిర్ణయిస్తుందని, మీ సహకారంతో సునాయాసంగా తనకు విజయం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ.. తమ రాష్ట్ర పార్టీ పొత్తుల నిర్ణయం మేరకు తమ మద్దతు ఉంటుందని పొంగులేటికి తెలిపారు. దీనిపై పొంగులేటి స్పందిస్తూ మంచి నిర్ణయమే వెలువడుతుందనే ఆశాభావాన్ని ఆయనతో వ్యక్తం చేశారు. అనంతరం వరంగల్ క్రాస్ రోడ్ చేరుకొని అనారోగ్యంతో మృతి చెందిన సిపిఐ పార్టీ కార్యకర్త మాదారపు సైదులు కుమారుడు.. మాదారపు గోపి చిత్రపటానికి పూలవాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దండి రంగారావు, మిడకంటి పెద్ద వెంకటరెడ్డి, చెరుకుపల్లి భాస్కర్, వెంపటి వెంకట సురేందర్ , వెన్నం భాస్కర్, బానోతు రాంకోటి, వెంపటి రాము, గణపరపు ఉపేందర్, రెబ్బగొండ్ల గోపి , రాష్ట్ర కాంగ్రెస్ యూత్ నాయకులు రాంరెడ్డి చరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మానుకొండ రాధా కిషోర్, మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు మద్ది కిషోర్ రెడ్డి , భూక్య సురేష్ నాయక్, వెంపటి రవి, ప్రతిమాచారి, సుధా గాని ఉపేందర్, గునిగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు

**కారేపల్లి, నవంబర్ 2 (మనం న్యూస్) ;** ఖమ్మం నుండి కారేపల్లికి బి ఆర్ ఎస్ వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ మదన్లాల్ ప్రచారం కోసం వెళుతున్న వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ వాహనాన్ని గురువారం కారేపల్లి చెక్ పోస్ట్ వద్ద కామేపల్లి ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీ చేశారు. ఎస్సు ప్రవీణ్ కుమార్ ఎమ్మెల్యే వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, పంపి వేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఈ చెక్ పోస్ట్ వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపిస్తున్నామని తెలిపారు.



కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డి ఎస్ ఓ శ్రీలత ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు



**కూసుమంచి, నవంబర్ 2(మనం న్యూస్) :** ఎన్నికల ఫ్లయింగ్ స్కాడ్ డీ ఎస్ ఓ శ్రీలత ఆధ్వర్యంలో , కూసుమంచి మండలంలో ముమ్మర తనిఖీలు జరుగుతున్నాయి. కార్లు , బస్సులు, అనుమానం ఉన్న ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఈ సందర్భంగా వాహనదారులకు , ప్రయాణికులకు , ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చాలా జాగ్రత్తగా తనిఖీ చేస్తున్నారు. అదేవిధంగా ప్రజలకు వాహనదారులకు పలు సూచనలు చేస్తున్నారు , ఎన్నికల నిబంధనల గురించి వివరిస్తున్నారు. ప్రతి ఒక్క పౌరుడు ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని సవివరంగా తెలుపుతున్నారు. ఫ్లయింగ్ స్కాడ్ డిఎస్ఓ శ్రీలత ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ తనిఖీలలో సిబ్బంది శ్రీనివాసరెడ్డి, కొక్కిరేణి బిక్షం, జయరాం, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీషిర్డీ సాయిబాబా సేవాశ్రమంలో ఎంపీ వద్దిరాజు



**ఖమ్మం, నవంబర్ 2(మనం న్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గురువారం ఖమ్మం జిల్లా రఘునాథపాలెంలో నెలకొన్న శ్రీషిర్డీ సాయిబాబా సేవాశ్రమాన్ని సందర్శించారు. ఆశ్రమ ప్రాంగణంలోని సాయి సాంబశివుని ఆధ్యాత్మిక జ్ఞానకేంద్రంలో బాబాను దర్శించుకుని కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. జ్ఞానసాయి మందిరంలోని బాబా విగ్రహాన్ని, స్థూపాన్ని,అక్కడ ఉన్న మందిరాన్ని ఎంపీ రవిచంద్ర సందర్శించారు. ఎంపీ రవిచంద్రతో పాటు మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, ప్రముఖ గ్రానైట్ వ్యాపారవేత్త వద్దిరాజు నాగరాజు తదితరులు సేవాశ్రమాన్ని సందర్శించారు.

## చేతులెత్తి మొక్కుతున్నాం ....

... మా కుటుంబాన్ని ఆదుకోండి...
...చీరోడ్డు ప్రమాదంలో కొడుకు మృతి
...కన్నీళ్ళతో కుటుంబం దాతలను వేడుకుంటోంది...



**కూసుమంచి, నవంబర్ 2 (మనం న్యూస్) :** కూసుమంచి మండలం , మంగలి తండా ,గ్రామపంచాయతీ పరిధిలో గల శీతల తండకి చెందిన, గుగులోత్ నితిన్ తన కుటుంబ పోషణ కోసం,బతుకు తెరువు కోసం లారీ డ్రైవర్/క్లీనర్ గా పనిచేస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ గుగులోతు నితిన్ కుటుంబం చాలా నిరుపేద కుటుంబం. తల్లికి చదువు రాదు, సాధారణ రోజు కులీ చేస్తారు.. తండ్రి గుగులోత్ సకరామ్ వికలాంగుడు ఏ పని చేయడు... సింధూ అని 7వ తరగతి చదువుతున్న చెల్లెలు ఉంది.. ఒక రెండు గదుల ఇల్లు తప్ప ఎలాంటి భూమిలేదు.. చేతికి అందివచ్చాడు , మా కుటుంబాన్ని పోషిస్తాడు ,మా బతుకులు మార్పు తెస్తాడు ,అనుకున్న కొడుకు చనిపోటంతో ఆ కుటుంబం వేదనలో ఉంది. సహాయం చేయదలచుకున్న వారు ఫోన్ పే:9948387653(గుగులోత్ లింబా నాయక్) కి .. లేదా స్వయంగా అందించవచ్చు.. వారి ఇల్లు శీత్లతండ ప్రవేశంలోనే వాటర్ టాంక్ దగ్గర ఉంటుంది , దయచేసి సహాయ సహకారాలు అందించాలనుకున్నవారు , దాతలు మొత్తం కూడా , స్వయంగా వారి ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులకు సహాయ సహకారాలు అందించాలని ఆ కుటుంబం కన్నీళ్లతో కోరుకుంటున్నది.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**– జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల**

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 2 (మనంప్రతినిధి):** జిల్లాలోని ఐదు నియజకవర్గాలకు నేటి నుండి 10వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. పినపాక నియోజకవర్గానికి మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలోను, ఇల్లందు నియోజకవర్గానికి ఇల్లందు తహశీల్దార్ కార్యాలయంలోను, భద్రాచలం నియోజకవర్గానికి భద్రాచలం ఆర్డీఓ కార్యాలయంలోను, కొత్తగూడెం నియోజకవర్గానికి కొత్తగూడెం ఆర్డిఓ కార్యాలయంలోను, అశ్వారావుపేట నియోజకవర్గానికి అశ్వారావుపేట తహసీల్దార్ కార్యాలయంలోను నామినేషన్స్ స్వీకరణ జరుగుతుందని చెప్పారు. రిటర్నింగ్ అధికారులు::- పినపాక ఐటిడిఎ పిఓ ప్రతీక్ జైన్, అశ్వారావుపేట పి రాంబాబు, అదనపు కలెక్టర్, భద్రాచలంకు భద్రాచలం ఆర్డిఓ మంగీలాల్, కొత్తగూడెంకు కొత్తగూడెం ఆర్డిఓ శిరీష, ఇల్లందుకు ప్రత్యేక ఉప కలెక్టర్ కాశయ్య రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరించనున్నారని చెప్పారు. నామినేషన్ల ప్రక్రియలో తగు సలహాలు, సూచనలు అందించేందుకు ప్రతి ఆర్ ఓ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి రోజు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్లు తీసుకుంటారని చెప్పారు. ప్రతి రోజు నామినేషన్స్ దాఖలు వివరాలను ఆర్ ఓ. కార్యాలయాల్లో తెలుగు, ఇంగ్లీషుల్లో నోటీస్ బోర్డ్ లల్లో పెట్టాలని చెప్పారు. ఆర్ ఓ కార్యాలయాల వద్ద 100 మీటర్లు దాటి అనుమతి లేదని చెప్పారు. ఐదుగురు తో పాటు మూడు వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని చెప్పారు. ఎన్నికల సంఘం నియమాల నామినేషన్లు ప్రక్రియను సి.సి. కెమెరాలలో రికార్డ్ చేయాలని చెప్పారు. నామినేషన్ సందర్భంగా కావలసిన డాక్యుమెంట్ల వివరములు శాసనసభకు నామినేషన్ వేసేందుకు ఫారం 21 ఉచితంగా సంబంధిత రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఇవ్వబడును. ఒక అభ్యర్థి (4) నామినేషన్ల వరకు వేయవచ్చును.రెండు ఫోటోలు : ఒకటి స్టాంప్ సైజు నామినేషన్ పేపర్ పై మరియు ఒకటి పాస్ పోర్ట్ సైజు ఫారం-26 (అఫిడవిట్) పై అంటించుటకు. డిపాజిట్ మొత్తం రూ.10 వేలు, షెడ్యూల్ కులము / షెడ్యూల్ తెగ వారికి రూ.5 వేలు, షెడ్యూలు కులము / షెడ్యూలు తెగల వారు తప్పనిసరిగా కుల ధృవీకరణ పత్రం సమర్పించాలి. గుర్తింపు పొందిన జాతీయ / రాష్ట్ర రాజకీయ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థి నామినేషన్ అదే నియోజకవర్గంలో ఓటరుగా నమోదైనఒక్కరే ప్రతిపాదించవచ్చును.(2బిలో నిపార్ట్-1) పోటీ చేసేందుకు నామినేషన్ వేసే ఇతరులు అనగా రిజిస్టర్డ్ రాజకీయ పార్టీల వారు మరియు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లను అదే నియోజకవర్గంలోని (10) మంది ఓటర్లు ప్రతిపాదించవలసి ఉంటుంది. (2బి లోని పార్ట్-ఐఐ) ఇతరులు అనగా రిజిష్టర్ / గుర్తింపు పొందని మరియు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ పత్రంలోని (ఫారం-2ఆ పార్ట్-ఐఐఐ లోని (ఇ) కాలం ఎదురుగా కేటాయించవలసిన గుర్తులను (ఇసిఐ పంపిన సింబల్స్ నుండి) మూడింటిని ప్రాధాన్యతా క్రమంలో వ్రాయవలసి ఉంటుంది. పోటీ చేసే అభ్యర్థి పోటీ చేసే నియోజకవర్గం ఓటరు కానట్లయితే, అతడు ఓటరుగా నమోదైన నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి నుండి ఓటరు జాబితా సర్టిఫైడ్ ప్రతిని తీసుకువచ్చి నామినేషన్ వెంట సమర్పించాలి. ప్రతిపాదించే వారు నిరక్షరాస్యులు అయి నామినేషన్ పేపర్ లో వేలిముద్ర వేసినట్లయితే తిరిగి రిటర్నింగ్ అధికారి ముందు వేలిముద్ర వేయవలసి ఉంటుంది. ఎన్నికల ఖర్చులకు సంబంధించి నామినేషన్ వేసే అభ్యర్థి నామినేషన్ వేసేందుకు (48) గంటల ముందు తన పేర కొత్త బ్యాంక్ అకౌంట్ ప్రత్యేకంగా తెరువవలసి ఉంటుంది. ఇంతకు ముందు తెరచిన బ్యాంక్ అకౌంట్లు అనుమతించబడవు.నామినేషన్ పత్రంలోని ప్రతి కాలం తప్పనిసరిగా నింపవలసి ఉంటుంది. ఆ కాలంలో నింపవలసినది లేనట్లయితే లేదు, వర్తించదు అని వ్రాయాలి. అంతేకాని డ్యాష్ (-) వంటివి రాయకూడదు. ఏ కాలం కూడా ఖాళీగా వదిలి వేయరాదు. గుర్తింపు పొందిన జాతీయ / రాష్ట్ర రాజకీయ పార్టీల నుండి రిజిష్టర్డ్ / గుర్తింపు పొందని రాజకీయ పార్టీల వారు ఫారం- ఎ మరియు బి ఇంకుసైన్ చేయబడినది తేది: 10-11-2023 మధ్యాహ్నం 3-00 గంటల లోపు (నామినేషన్ వేసే చివరి రోజు) రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన ఫారం-26 నోట రైజ్డ్ అఫిడవిట్ అన్ని కాలంలను నింపాలి. ఏ కాలంలో నింపవలసినది లేనట్లయితే లేదు.




వర్తించదు అనేది వ్రాయాలి. అంతేకాని డ్యాష్ (-) వంటివి రాయరాదు. ఏ కాలం కూడా ఖాళీగా వదిలి వేయరాదు. నామినేషన్ పత్రంలో అభ్యర్థి తనపై గల క్రిమినల్ కేసుల వివరములను పార్ట్-ఐఐఐఎ లో తప్పనిసరిగా పేర్కొనాలి. ఎన్ పి డి సి ఎల్ నుండి విద్యుత్ కు సంబంధించి, మున్సిపాలిటి / గ్రామ పంచాయితీ నుండి నీటికి సంబంధించి, ప్రభుత్వం కేటాయించిన వసతి గృహం (క్వార్టర్ లో ఉన్నట్లయితే గత (10) సంవత్సరముల నుండి ఎలాంటి బకాయిలు లేనట్లు ధృవీకరణ పత్రములు సమర్పించాలి. / నామినేషన్ వేసే సమయంలోనే రిటర్నింగ్ అధికారి ముందు భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రతిజ్ఞ. శపథం (తెలుగు / ఆంగ్లము) చేయవలసి ఉంటుంది. ఇట్టి ప్రతిజ్ఞ తనకు నచ్చిన దేవుని పేరు మీద గాని మనస్సాక్షి మీద గాని చేయవచ్చును. రిటర్నింగ్ అధికారికి అభ్యర్థి యొక్క నమూనా సంతకమును ఇవ్వవలెను. (ఇది మీ తరపున ఎవరినైనా అనుమతించేందుకు ఉపకరిస్తుంది).అదే విధంగా తెలుగులో అభ్యర్థి పేరు బ్యాలెట్ పేపర్లో ఏ విధంగా ముద్రించవలెనో కూడా పేపర్ మీద వ్రాసి ఇవ్వాలి. నామినేషన్ వేసే సమయంలో మూడు (03) వాహనాలు, (05) గురి అభ్యర్థులతో కలిపి మాత్రమే అనుమతించబడును. ఈ ప్రతులు / ధృవీకరణలు రిటర్నింగ్ అధికారి నుండి పొందాలి : చెల్లించిన డిపాజిట్ మొత్తానికి రశీదు. ఎన్నికల వ్యయాలను నమోదు చేసే రిజిష్టరు. కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు, తదితరాలు ముద్రించేందుకు ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 127-ఎ క్రింద సూచనలు. ప్రతిజ్ఞ / శపథం చేసినట్లు ధృవీకరణ పత్రము. నామినేషన్ పత్రములలోని లోపాలు / ఇంకనూ జతపర్చవలసిన పత్రాల సూచిక (చెక్ మెమో) నామినేషన్ లో సూచించిన ప్రకారం ఏమైనా అభ్యర్థికి తెలియచేయాల్సి ఉంటే నోటీస్ జారీచేయాలి.

## ఆర్ ఓకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు

### మణుగూరు పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్



**మణుగూరు, నవంబర్ 2 (మనం న్యూస్) :** మణుగూరు మండలంలోని తాహసిల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీలతో పినపాక ఎన్నికల అధికారి ఆర్ ఓ సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా సమావేశానికి హాజరైన భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్ పినపాక నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల నియమా వలికి విరుద్ధంగా చేస్తున్న కార్యక్రమాల గురించి ఆర్ఓ గారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది . ఫిర్యాదులో పొందుపరిచిన అంశాలు శేషగిరి నగర్ నందు రేగ విష్ణు ట్రస్ట్ ద్వారా ఓటర్లను ప్రభావితం చేసే విధంగా డబ్బులు పంచడం జరుగుతుంది, మణుగూరు మండలంలోని కూనవరం గ్రామం నందు ఎన్నికల కోడ్ బేకాతరు చేస్తూ రహదారి నిర్మించటం, పినపాక మండలం నందు బిఆర్ఎస్ కార్యకర్త చనిపోగా బహిరంగంగా ఓటర్లను ప్రభావితం చేసే విధంగా బీమా చెక్కు పంపిణీ చేయడం గురించి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయి ఉండి తన సోషల్ మీడియా ఎకౌంటు నుండి ఓటర్లను ప్రభుత్వం చేసే విధంగా సర్వే రిపోర్ట్ పెట్టడం గురించి ఆర్ ఓ కి ఫిర్యాదు చేశారు .ఈ విషయాలపై గతంలో పినపాక ఆర్ఓ కి చేరవని ద్వారా ఫిర్యాదు చేసిన విషయాన్ని మరో మారు ఆర్ ఓ కి గుర్తుచేయడం జరిగింది ఫిర్యాదుపై విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారిని కోరారు.

## ఈ గడ్డ మీద పుట్టిన... మీ బిడ్డను ఆశీర్వదించండి

### .. బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 2 (మనంప్రతినిధి) :** ఎన్నికలు వచ్చినప్పుడల్లా బయటి నుంచి ఎంతో మంది వచ్చి మాయమాటలు చెబుతుంటారు కానీ వారి మాటలకు మోసపోవద్దని 'ఈ గడ్డ మీద పుట్టిన మీ బిడ్డ కామేష్ ని ఆశీర్వదించి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ ఓటర్లను కోరారు. గురువారం మాన కొత్తగూడెం-మన కామేష్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 13వ,14వ15వ వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా కొత్తగూడెం నియోజకవర్గం ఏమాత్రం అభివృద్ధి చెందలేదని ఎవరు గెలిచిన ప్రజల కనీస సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.20ఏళ్లుగా ముగ్గురు ఎమ్మెల్యేలు మారిన కిన్నెరసాని మంచినీటి సమస్య,రైల్వే అండర్ బ్రిడ్జి సమస్య,10 సంవత్సరాల క్రితం ప్రారంభమైన జాతీయ రహదారి పనులు నేటికి పూర్తి కాలేదని,15 సంవత్సరాలుగా బైపాస్ రోడ్డు శంకుస్థాపనను నోచుకోలేదన్నారు.ఎవరు గెలిచిన యువతకు ఉపాధి కోసం ఒక్క కొత్త పరిశ్రమ తీసురాలేకపోయారని విమర్శించారు.ఈ గడ్డ పుట్టిన బిడ్డగా ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై పోరాడుతున్న తనను ఆదరించాలని,నియోజకవర్గంలో కుల,మతాలకు అతీతంగా ప్రజలందరిని ఓటు అడిగే హక్కు తనకు మాత్రమే ఉందన్నారు.కొత్త వారికి అవకాశం ఇచ్చి కొత్తగూడెం అభివృద్ధికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,సాయి,చేరికల కమిటీ ఛైర్మన్ గుడివాడ రాజేందర్,లీలా,కోమలి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కార్వాచౌ పండుగ

**ఇల్లందు నవంబర్ 02 (మనం న్యూస్) :** ఇల్లందు పట్టణ గ్రామీణ పట్టణ ప్రాంతాలలోని ఉత్తర తెలంగాణ మహిళలు బుధవారం కర్వా చౌత్ అనే పండుగను సాంప్రదాయ అబద్ధంగా నిర్వహించుకున్నారు. ముఖ్యంగా మహిళలు భర్తలు ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని సంకల్పంతో ఉదయం వేకు జామున నిద్రలేచి కాల కృత్యాలు తీర్చుకొని సాంప్రదాయ దుస్తులు ధరించి ఉదయం నుండి రాత్రి చంద్రుడి ని చూసేంతవరకు కఠినమైన ఒక పొద్దు దీక్షలో ఉంటారు. సాయంత్రం పూజ కార్యక్రమాలు నిర్వహించుకున్న అనంతరం ఆకాశంలో కనిపించే చంద్రుడిని జల్లెడ పెట్టి చూసి అనంతరం భర్త కాళ్లు మొక్కి ఆశీర్వచనం తీసుకొని భర్త చేతుల మీదుగా ఇచ్చే తీర్థప్రసాదాలతో ఒక్కపొద్దు విడుస్తారు. ఇది ఉత్తర తెలంగాణలో మహిళలు వారి సాంప్రదాయాన్ని గౌరవిస్తూ నిర్వహించుకునే పండగ కొన్ని దశాబ్దాల కాలంగా ఈ వేడుకలు ఆనవాయితీగా జరుపుకోవడం వాళ్ళ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలుస్తుంది. ఆశ్వీజ మాస శుద్ధ చతుర్దశి రోజు ఈ పండుగ నిర్వహించుకోవడం వాళ్ల సాంప్రదాయ



సంస్కృతికి నిదర్శనం .ఈ పండుగను పెళ్లి కావలసిన అమ్మాయిలు కాబోయే భర్త ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో తులతూగాలని మనసులో కోరుకుంటూ చంద్రుని పూజించి శివారాధన చేసి వారు ఒక్కపొద్దు విడుస్తారు. పెద్దల నుండి ఈ ఆచారాలను పిల్లలు కూడా ఆచరిస్తూ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ పండుగ నిర్వహించుకోవడం ఆనావాయితాగా జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాజకుమారి మౌర్య, లక్ష్మి మౌర్య ,సింధు, పాసి అరుణ పాసి, సుచిత్ర పాసి, ఇందిరాబాయి, సుందరమ్మ పాసి, భానుపాసితదితరులుపాల్గొన్నారు..



# పాయం గెలుపు ఖాయమంటున్న మండల ప్రజలు

**బూర్గంపహాడ్, నవంబర్ 2 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపు కోరుతూ గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం చేపట్టిన నాయకులు బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణసాగర్ గ్రామ పంచాయతీ లో 217వ బూత్ లో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ ల గురించి ముఖ్యంగా మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు మీ యొక్క ఖాతాలో జమ చేయబడుతుందనీ, ప్రతి మహిళకి అదేవిధంగా గ్యాస్ 500 రూపాయలకే అందించనున్నదని, మహిళలందరికీ కూడా ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం, రైతు భరోసా పేరు మీద రైతులకి15,000 కవులు రైతులకు 12,000రూపాయలు, అలాగే 200 యూనిట్లు వరకు ఉచితంగా కరెంటు, ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు, విద్యా భరోసా కార్డు మీద చదువుకునే పిల్లలకు విద్యా భరోసా పథకంలో ఐదు లక్షల రూపాయలు అందజేస్తారని ప్రజలకు తెలియపరుస్తూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకే మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాల్సింది ప్రజలకు తెలియపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు మొహ్మద్ ఖాన్ జిల్లా కార్యదర్శి చల్లా వెంకట నారాయణ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ యూత్ కార్యదర్శి రహీం ఖాన్ యూత్ కాంగ్రెస్ మండల



అధ్యక్షుడు అన్వర్ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ దివ్య సోడే రమేష్ దారా రమాదేవి మల్రెడ్డి దేవి బెజ్జం రాణి ఇర్రి మరియమ్మ గుండి రామకృష్ణ సోడే శ్రీను సోడే రామకృష్ణ కొట్టే హుస్సేన్ తాటి వాణి తాటి సుమలత కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఇల్లందు కెసిఆర్ సభ చరిత్రలో నిలిచిపోతుంది

... ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**ఇల్లందు, నవంబర్ 02 (మనం న్యూస్):** ఇల్లందులో జరిగిన కేసీఆర్ సభ చరిత్రలో నిలిచిపోతుందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. ఇల్లందు పాత బస్టాండ్ సెంటర్ లోని బిఆర్ఎస్ కార్యాలయంలో గురువారం ఎంఎల్ఏ హరిప్రియ నాయక్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో షంపి వద్దిరాజు రవిచంద్ర పాల్గొని మాట్లాడారు. ఇల్లందులో బుధవారం జరిగిన బీఆర్ఎస్ 'ప్రజా ఆశీర్వాద సభ'దిగ్విజయంగా ముగిసిందని, చరిత్రలో నిలిచిపోతుందని హర్షం వ్యక్తం చేశారు. అందరి అంచనాలను మించి అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారన్నారని, హరిప్రియ 50వేల ఓట్ల మెజారిటీతో గెలవడం ఖాయమన్న నమ్మకం మరింత బలపడిందన్నారు. ఈ సభ విజయవంతం కావడానికి సహకరించిన ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, అభిమానులు శ్రేయోభిలాషులు ప్రజలందరికీ ఎంపీ రవిచంద్ర పేరుపేరునా ధన్యవాదాలు కృ తజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలోభద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగల రాజేందర్, మహబూబాబాద్ జిల్లా జెడ్పీ ఛైర్ పర్సన్ అంగోతు బిందు, పరుచూరి వెంకటేశ్వరరావు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ వివిధ స్థాయి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ గులాబీ సైన్యం ప్రచారం..

...గ్రామాలలో ప్రచార జోరు..



**కరకగూడెం, నవంబర్ 2 (మనం న్యూస్):** కరకగూడెం మండలంలో టిఆర్ఎస్ శ్రేణులు ప్రచార జోరు పెంచారు. 16 గ్రామపంచాయతీలలో బూత్ కమిటీలను నియమిస్తూ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ మూడోసారి గెలుపుకై మండల అధ్యక్షుడు ఎంపీపీ ఆధ్వర్యంలో విస్తృతంగా రేగ గెలుపుకై ప్రచారం చేస్తున్నారు. చిరు మల్ల గ్రామపంచాయతీ గొట్టం వారి గుంపు గ్రామ పంచాయతీలలో సర్పంచులు పాయం నరసింహారావు, బూర్గంపాడు మార్కెట్ వైస్ చైర్మన్ కోమరం రాంబాబు గ్రామంలో ప్రభుత్వ విప్,పినపాక ఎమ్మెల్యే,పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతారావు గెలుపు కోసం గులాబీ సైన్యం ఇంటింటికీ తిరుగుతూ...కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని,తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమా లు,కేసిఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలను ప్రజలను వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావుల సోమయ్య,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వెంకట్,గ్రామ కమిటీ అధ్యక్షులు మలకం వెంకటేశ్వర్లు,మండల యూత్ ప్రెసిడెంట్ గుడ్ల రంజిత్,రావుల శ్రీను,సుతారి నాగేష్,ఇర్ప నాగేష్,గ్రామ యూత్ ప్రెసిడెంట్ కుషేలుడు,చిట్టి సతీష్,లెలిన్,దిలీప్,గోగు,శ్రీను వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన తిరుపతిరావును పరామర్శించిన నందిని

..మెరుగైన వైద్య సేవలను అందించాలని వినతి

**మధిర, నవంబర్2(మనం న్యూస్):** సిరిపురం గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సిరిపురం వాసి మందలపు తిరుపతి రావు ను సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని గ ు ర ు వా ర ం పరామర్శించారు.సిరిపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి రెడ్డి లక్ష్మారెడ్డి, పాటిబండ్ల సత్యంబాబు లతో కలిసి కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఆమె అన్నింటికీ తామున్నామని భరోసా కల్పించారు. ఆస్పత్రి వైద్యులతో మాట్లాడిన ఆమె అవసరమైన మెరుగైన వైద్య సేవలను అందించాలని కోరారు. నందిని వెంట కాంగ్రెస్ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు, దారా బాలరాజు, రాజేంద్ర ఉన్నారు.

## శంకుస్థాపన దిమ్మెలను మూసివేత :ఎంపీడీవో



**అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 2 (మనం న్యూస్ ):** మండల పరిధిలో గల 6 గ్రామ పంచాయతీలలో ఎన్నికల నిబంధనల ప్రకారం పార్టీ దిమ్మలు, శంకుస్థాపన దిమ్మెలు, మూసివేయడం జరిగిందని గురువారం ఎంపీడీవో అన్నపూర్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వ పథకాలు గాని, శంకుస్థాపన దిమ్మెలు గాని, పార్టీ దిమ్మలు, కుల దిమ్మెలు, మూసి వేయడం జరిగిందని ఎన్నికల కోడ్ ప్రకారం అధికారికంగా ఏది చేయకూడదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల నోడల్ అధికారుల నియామకం

**– ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 2 (మనంప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల నోడల్ అధికారులను నియమిస్తూ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల ఉత్తర్వులు జారీ చేశారు. మాన్ పవర్ మానేజ్మెంట్ విభాగానికి ఎం వెంకటేశ్వరాచారి, కె మహేశ్వరరావు, ట్రైనింగ్ మానేజ్మెంట్ కు యు శ్రీనివాసరావు, మెటీరియల్ మానేజ్మెంట్ కు మెగావత్ బాలు, ట్రాన్స్పోర్ట్ మానేజ్మెంట్ కు జైపాల్ రెడ్డి, కంప్యూటరైజేషన్, సైబర్ సెక్యూరిటీ, ఐటి మానేజ్మెంట్ కు సిహెచ్ సంపత్, ఎస్విఇఇపి కు త్రినాధ్ బాబు, లా అండ్ ఆర్డర్ కు ఎన్ మల్లయ్య స్వామి, ఇవిఎం మానేజ్మెంట్ కు పి రాంబాబు, ఎంసిసి మానేజ్మెంట్ కు నాగలక్ష్మి, ఎక్సపెండిచర్ మానేజ్మెంట్ కు ఎన్ వాళ్ళు ఎంకటేశ్వర్లు, బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్, ఇటిపిబిఎస్ మానేజ్మెంట్ కు ఎండి అలం, మీడియా మరియు మీడియా ఫిర్యాదుల మానేజ్మెంట్ కు శీలం శ్రీనివాసరావు, కమ్యూనికేషన్ ప్లాన్ మానేజ్మెంట్ కు బి రవీందర్, ఎలక్షన్ రోల్స్ కు కుంట రాజీవ్ కుమార్, ఫిర్యాదులు, ఓటర్ హెల్ప్ లైన్ కు పరంధామరెడ్డి, అబ్జర్వర్స్ కు కృష్ణ గౌడ్ లను నియమిస్తూ జిల్లా ఎన్నికల అధికారిణి డాక్టర్ ప్రియాంక అల ఉత్తర్వులు జారీ చేశారు. నోడల్ అధికారులుగా నియమింపబడిన వీరికి కో ఆర్డినేట్ చేసేందుకు మరికొందరు అధికారులను కోఆర్డినేట్ అధికారులుగా ఉత్తర్వులు జారీ చేశారు.

## రాజు తండా నుంచి 30బీఆర్ ఎస్ కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక

**– పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో హస్తం గూటికి**



**కూసుమంచి, నవంబర్ 2(మనం న్యూస్):** మల్లాయిగూడెం గ్రామపంచాయతీ రాజు తండాకు చెందిన 30 బీఆర్ఎస్ కుటుంబాల వారు భూక్య ఉపేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో గురువారం వీరికి పార్టీ కండువాలు కప్పి ప్రసాద్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. మీ శీనన్న కార్యకర్తలకు అండగా ఉంటారని అభయం ఇచ్చారు. ఈ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన అన్యాయం గురించి క్షేత్రస్థాయిలో వివరించి, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్లో చేరిన వారిలో భూక్య హుస్సేన్, భూక్య కృష్ణ, బాలు, తేజావత్ సంతోష్, ధరావత్ హరియా, నాగరాజు, వ డిత్య హుస్సేన్, ఉపేందర్, విక్రమ్, వాంకుడోత్ జీవన్, భూక్యాలాలు, నితిన్, హే మూల, సురేందర్ సైదులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి గోపి, బాధవత్ నరేష్, పల్లెబోయిన శ్రీనివాస్, మహేష్, లింగా నాయక్, భూక్యా మల్లయ్య, రవి, నాగేశ్వరరావు, మల్సూర్, రామారావు, భూక్య శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నగదు, ఖాతాల సమాచారాన్ని రోజూ అందించాలి

..జిల్లా ఎన్నికల అధికారి విపి గౌతమ్

**ఖమ్మం, నవంబర్ 2(మనం బ్యూరో):** ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల్లో లెక్కకు మించిన నగదు, ఖాతాల సమాచారాన్ని ఎన్నికల నోడల్ అధికారి అకౌంటింగ్కు రోజు వారీగా నివేదిక ద్వారా అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ శిబిర కార్యాలయ సమావేశ మందిరంలో బ్యాంకర్లతో జిల్లా ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున బ్యాంకులలో జరిగే డిజిటల్ లావాదేవీలలో అనుమానిత, లెక్కకు మించిన నగదు అకౌంట్లపై నిఘా ఉంచినట్లు తెలిపారు. ఏటీఎంలలో నగదు డిపాజిట్ చేయడానికి వినియోగించే వాహనాలకు తప్పనిసరిగా జీపీఎస్ను ఏర్పాటు చేసి వాహనాలను పరిశీలించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడం జరుగుతుందని, తరలిస్తున్న నగదుకు తప్పనిసరిగా డాక్యుమెంట్లు, క్యూఆర్ కోడ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ నగదుకు సంబంధించి రిసిప్టును తప్పనిసరిగా కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఒక రోజులో రూ. 10 లక్షలు, అంతకు మించి జరిగే లావాదేవీల, ఒకే ఖాతా నుండి 10 ఖాతాలకు మించి నగదు బదిలీల జాబితా సమర్పించాలన్నారు. బల్క్ మొత్తం, యూపీఐ లావాదేవీల వివరాలు అందజేయాలన్నారు. శుక్రవారం నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్నదని, వ్యయ పరిశీలకులు జిల్లాకు రానున్నారని ఆయన అన్నారు. స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు బ్యాంకర్లు తమవంతు సహకారాన్ని అందించాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఈ సమావేశంలో ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, డిసిసిబి జీఎం కె. నర్మద, ఎపిజివిబి ఎజిఎం బి. విజయభాస్కర్ గౌడ్, బ్యాంకర్లు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ ప్రభుత్వ మాయపూరిత మాటలు నమ్మి మోసపోవద్దు

.. ఒక కెసిఆర్ –100 అబద్ధాలు ...సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జంజిరాల రాజేష్




**ఖమ్మం, నవంబర్ 2(మనం న్యూస్):** బిఆర్ఎస్ మోసపూరిత మాటలు నమ్మవద్దని సీనియర్ కాంగ్రెస్ పార్టీ లీడర్ , రైతు ఆత్మహత్యల నివారణ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు జంజిరాల రాజేష్ కోరారు. ఖమ్మం నగరం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు బేడీలు వేసిన ఘనత ఈ బిఆర్ఎస్ ప్రభుత్వానికే ఉందన్నారు. కనీవినీ ఎరగని రీతిలో చరిత్రలో చెప్పుకో దగ్గ విషయమని , రైతు రుణమాఫీ అన్నారు కానీ ఇంతవరకు చేయలేదన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చాడు అని , నీళ్లు , నిధులు , నియమకాలు మీద తెచ్చుకున్న తెలంగాణ కుటుంబ పాలనగా మార్చుకుని నిరుద్యోగ యువతతో ఆడుకుంటున్నారని అన్నారు . సీఎం కేసీఆర్ గానీ వారి కుమారుడు కేటీఆర్ గాని , అజయ్ కుమార్ గాని ఉద్యమకారుల పట్ల చిత్తశుద్ధి లేదని చులకనగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . కాంగ్రెస్ పార్టీ లో ఉన్నంత స్వతంత్రం బిఆర్ఎస్ పార్టీ లో లేదని , రెండు పర్యాయాలు అజయ్ కుమార్ గెలుపు కోసం కృషి కృషి చేశానని గుర్తు చేశారు . అజయ్ కుమార్ ను కలవడానికి పోతే కలవకుండా చులకనగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . అంత కష్టపడి పని చేస్తే గుర్తింపు కూడా మాకు ఇవ్వట్లేదని పార్టీ కోసం పనిచేసే వ్యక్తులం గాని పదవులు ఆశించే వ్యక్తులం కాదు . ఆనాటి నుంచి ఈనాటి వరకు కూడా మేము ఏమి ఆశించలేదు . నేను ఒక ఉద్యమకారునే , కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టు చరిత్రకు సాక్ష్యాలు 70 యేండ్లు అయినా చెక్కు చెదరని కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్ట్ లు . బిఆర్ఎస్ ప్రభుత్వం కఠినటువంటి ప్రాజెక్టులు వెంటనే కృంగిపోతున్నాయని అన్నారు . కాంగ్రెస్ పార్టీ అంటేనే మాట నిలబెట్టుకునే పార్టీ అని సోనియాగాంధీ హయాంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు 70 వేల ఎనిమిది కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందన్నారు . అబద్ధాలలో నరేంద్ర మోడీ ప్రపంచానికే పెద్ద గురువైతే తెలంగాణకు కెసిఆర్ శిష్యుడు రెండు రెండే ఒక తాళి గుడ్డలు . ఒక కెసిఆర్ –100 అబద్ధాలు డిగ్రీలు , పీజీలు చదివి ఉద్యోగాలు లేక హమాలీలు గా మరియు డ్రైవర్గా మారారు . ఫామ్హౌస్ , ప్రగతి భవనం ముఖ్యమంత్రి ఏం మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని , మూడో స్థానంలోకి బిఆర్ఎస్ ప్రభుత్వం పోయిందని ఆరోపించారు . ఖమ్మం లో పదికి పది కాంగ్రెస్ రావడం ఖాయమని పొంగులేటి , తుమ్మల విజయం తధ్యమన్నారు . ఈ కార్యక్రమంలో కామ అశోక్ పాల్గొన్నారు .

# సిపిఐ ఐక్యంగానే ఉంది

- జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా
- అందరితో మాట్లాడతాం
- సాంబశివరావు గెలుపుకు కృషి చేస్తాం




**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 2 (మనంప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో గురువారం సిపిఐ పార్టీకి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు కొత్తగూడెంలో రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు టికెట్ ఇస్తే తామంతా పార్టీకి రాజీనామా చేస్తామని, పొత్తులలో కొత్తగూడెం సీటు కేటాయిస్తే సాబీర్ పాషానే ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడాలని ఆయనకే తాము మద్దతిస్తామని సాంబశివరావుకు మద్దతు ఇచ్చేది లేదని సమావేశం నిర్వహించి మీడియాకు వెల్లడించారు. ఈ క్రమంలో హైదరాబాదు నుండి కొత్తగూడెం వచ్చిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా సిపిఐ పార్టీ ఐక్యంగానే ఉందంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీతో పొత్తుల విషయం ఇంకా ఓ కొలిక్కి రాలేదని, రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ ఐక్యంగా పనిచేస్తుందని, ఇంకా చర్చలు నడుస్తున్నాయని, రాష్ట్ర పార్టీ కార్యదర్శి సాంబశివరావు నాయకత్వంలో, తామంతా ఐక్యంగా నిబద్ధతతో పనిచేస్తున్నా మని, సాంబశివ రావును గెలిపించుకోవాలని కార్యవర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని, కారణం తెలియదు కానీ సిపిఐ మున్సిపల్ కౌన్సిలర్ల అభిప్రాయాలు మరోరకంగా ఉన్నాయని, వారందరితో మాట్లాడతామని, సిపిఐ పార్టీ తన కర్తవ్యాన్ని ప్రజలపట్ల తన బాధ్యతను నిర్వర్తిస్తుందని, ఎలాంటి అరమరికలు లేకుండా పనిచేస్తున్నామని, కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు ఎలాంటి వదంతులు నమ్మొద్దని, ఇది పార్టీ అంతర్గత విషయమని, అంతా ఐక్యంగా ఉన్నామని తెలిపారు.

# నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి విపి గౌతమ్**



**ఖమ్మం, నవంబర్ 2(మనం బ్యూరో):** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం నుండి ప్రారంభం కానున్న నామినేషన్ల ప్రక్రియకు రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్, ఖమ్మం రూరల్ తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను, నామినేషన్ ఫారాలు, అభ్యర్థులు తప్పనిసరిగా సమర్పించాల్సిన ధ్రువపత్రాలు, ఎన్నికల నిబంధనల ప్రకారం రిటర్నింగ్ అధికారి పాటించవలసిన నియమ, నిబంధనలు, హెల్ప్ డెస్క్ ,ఆన్లైన్ నామినేషన్ల స్వీకరణ వివరాలు, తదితర అంశాల ఏర్పాట్లపై రిటర్నింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ వివిధ అంశాలపై వారి అవగాహనను పరిశీలించారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థులు, ప్రతిపాదకుల కోసం చేపట్టిన సౌకర్యాలు, త్రాగునీరు, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. భద్రతా ఏర్పాట్ల గురించి పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి సూచనలు చేశారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పూర్తిచేయాలని, అభ్యర్థులు నామినేషన్ల సమర్పించే సమయంలో వారికి ఏదైనా సందేహాలు తలెత్తితే వాటిని నివృత్తి చేయడంతో పాటు, ఎలాంటి పొరపాట్లు లేకుండా నామినేషన్లు సమర్పించే విధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రిటర్నింగ్ అధికారుల గదులతో పాటు, హెల్ప్ డెస్క్, వేచియుండు గది, సహాయ వ్యయ పరిశీలకుల గది, రికార్డులను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఖమ్మం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, పాలేరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిణి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, తహశీల్దార్లు రామకృష్ణ, సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ కు షాక్

**– కాంగ్రెస్ లో చేరిన రాయిగుడెం ఉపసర్పంచ్ ఈశ్వరమ్మ**



**ఖమ్మం, నవంబర్ 2(మనం న్యూస్):** నేలకొండపల్లి మండలంలో బీ ఆర్ ఎస్ పార్టీ కి మరో షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన రాయిగుడెం గ్రామం ఉప సర్పంచ్ గోగుల ఈశ్వరమ్మ, మాజీ ఎంపీటీసీ సూరపల్లి రామారావు, సొసైటీ డైరెక్టర్ తీగల రమణయ్య, ఓబీసీ సెల్ అధ్యక్షులు బోయిన వేణు, లక్కా రామారావు తదితరులు రాజీనామా చేసి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. చేరిన వారందరికీ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# ఏకలవ్య విద్యార్థుల ప్రతిభ

**రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక**



**చర్ల,నవంబర్ 2:( మనం న్యూస్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల ఏకలవ్య మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థులు గురువారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగినటువంటి హ్యాండ్ బాల్ పోటీలలో రాష్ట్రస్థాయి అండర్ 14 విభాగంలో ఎంపిక అయినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ శకుంతల తెలియజేశారు. త్వరలో కరీంనగర్ లో జరగబోయే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన వర్స పవన్ సాయి, మద్దెల రాజా మురళి విద్యార్థులు కు ఆర్ సి ఓ డేవిడ్ రాజు, ప్రిన్సిపల్ శకుంతల, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, ప్రత్యేక అభినందనలు

8 మనం
Follow : @Manamnews
శుక్రవారం | ఖమ్మం | 3 | 11 | 2023
www.manamnews.com
epaper.manamnews.com
ఖమ్మం

# కొత్తగూడెం నియోజక వర్గంలో యథేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంఘన

## పాల్వంచ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల రంగారావు



**పాల్వంచ, నవంబర్ 2(మనం న్యూస్):** స్థానిక పాల్వంచ ప్రెస్ క్లబ్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ పట్టణ మరియు మండల నాయకుల మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో అధికార పార్టీ ఒత్తిడితో ప్రభుత్వ ఉద్యోగులు ఔట్ సోర్సింగ్,అంగన్వాడి,ఆశా వర్కర్స్ లను తీవ్ర ఒత్తిడికి గురిచేసి దళిత బంధు,బీసీ బందు, పెన్షన్లు,కల్యాణలక్ష్మి మొదలైన లబ్ధి దారులు,మరియు దరఖాస్తు దారుల వద్దకు వెళ్లి మీకు దళిత బందు,బీసీ బందు వచ్చిందని మభ్యపెడుతు అధికార పార్టీ ఎన్నికల ప్రచారానికి వినియోగించుకుంటున్న తీరును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా తప్పు పడుతోందన్నారు. అదేవిధంగా ఎన్నికల కోడ్ అమలులోకి ఉన్నప్పటికీ బెల్ట్ షాపులు 24 గంటలు యదవిధిగా నడుస్తున్నాయి.అధికార పార్టీ ప్రచార వాహనాలు జాతీయ రహదారుల మీద ఆపి ప్రచారం చేస్తూ ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. మునిసిపాలిటీ, పంచాయితీ రాజ్ విభాగాలు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తరువాత కూడా కొత్త పనులు ప్రారంభించి సెలవ దినాలు మరియు రాత్రులు కూడా పనులు చేపడుతున్నారు అని బినామీ పేర్ల మీద మరియు వివిధ సంఘాల ,సమావేశాల పేరు మీద మాంసాహార విందులు ఏర్పాటు చేసి అధికార పార్టీ అభ్యర్థులు ప్రజలను ప్రలోబాలకు గురిచేస్తున్నారు అన్నారు. దీని మీద ఇప్పటికే కేంద్ర ఎన్నికల కమిషన్ కు మరియు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు.ఇట్టి విషయంలో ప్రభుత్వ అధికారులు నిష్పక్షా పాతంగా వ్యవహరించాలని,అధికార పార్టీ ప్రలోభాలకు లోంగవద్దని విజ్ఞప్తి చేస్తూ,ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడే అధికారుల మీద తగిన చర్యలు తీసుకోవాలని,జిల్లా రిటర్నింగ్ అధికారికి మరియు జిల్లా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు..ఈ సమావేశంలో పాల్వంచ పట్టణ అధ్యక్షులు మండల అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, పట్టణ అధ్యక్షులు చారి,మండల ఆఇ అధ్యక్షులు కట్టా సోమయ్య, ఎస్పి సెల్ పట్టణ అధ్యక్షులు పెంకి శ్రీనివాసరావు,బత్తుల వెంకటేశ్వర రావు,చంద్రగిరి సత్యనారాయణ,యూత్ కాంగ్రెస్ నాయకులు మధు,సమ్మెట అప్పారావు,సాంబయ్య,బాబు దేవిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థికి ఆర్థిక సహాయం చేసిన ఆర్.జె.సి. కృష్ణ



**ఖమ్మం, నవంబర్ 2(మనం న్యూస్):** స్థానికంగా నివాసం ఉంటున్న వంట మాస్టార్లు యల్. నరేందర్ మరియు డి. భవానీసింగ్, బి. భాస్కర్ కుమార్తెలకు ఖమ్మం యస్.బి.ఐ.టి., ఆర్.జె.సి. కళాశాలల అధినేత గుండాల కృష్ణ వారి చదువు నిమిత్తం 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేసారు. ఇటీవల తన కుమార్తె గుండాల ధాత్రి వివాహనిశ్చితార్థ వేడుకకు హాజరైన అతిరథ మహారదులను వొప్పించేలా మాంసాహార, శాఖాహార వంటలను వండి వారి మెప్పు పొందారు. దీనిలో భాగంగా సదరు మాస్టర్లను కృష్ణ శాలువ కప్పి అభినందించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ పరిస్థితులను తెలుసుకున్న ఆయన 25 వేల రూపాల ఆర్థిక సహాయాన్ని పిల్లల చదువుల నిమిత్తమై అందచేసారు.

# రామారావు కి నివాళి



**వైరా, నవంబర్ 2(మనం న్యూస్):**

వైరా మున్సిపాలిటీ పరిధిలో గండగలపాడు 10 వార్డు లో గుండెపోటు తో కర్నాటి హారోను (రామారావు)(55) మరణించిన విషయం తెలుసుకున్న బీఆర్ యస్ నాయకులు గండగలపాడు వెళ్ళి రామారావు భౌతిక ఖాయం వద్ద పూలమాలలు వేసి నివాళి అర్పించారు.అనంతరం రామారావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.నివాళి అర్పించిన వారిలో వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు, దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహనరావు,బీఆర్ యస్ జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళి క్రిష్ణ,పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి,ఏదునురి శ్రీనివాస్ రావు, మాదినేని దుర్గా ప్రసాద్,మరికంటి శివ,దోంతేబోయన గోపి,అదురి ప్రేమ్ కుమార్,ముల దుర్గా తదితరులు ఉన్నారు.

# 13 వార్డు లో బీఆర్ఎస్ లో పలువురు చేరిక

## ...కండువ కప్పి ఆహ్వానించిన బాణోత్ మదన్ లాల్



**వైరా, నవంబర్ 2(మనం న్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో మాదినేని రామనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కి చెందిన పలువురు వైరా నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ సమక్షంలో బుధవారం రాత్రి బీఆర్ఎస్ పార్టీలో చేరారు .ఇ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ వారికి కండవ కప్పి ఆహ్వానించారు. 13వ వార్డుకు చెందిన మాదినేని రాము 20 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో ఉండి ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఐటీ పురపాక శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరి వచ్చిన తర్వాత బాణోత్ మదన్ లాల్ గారిని వారి ఇంట్లో జరిగే తేనేటి విందుకు ఆహ్వానించి ఆయన అనుచరులను బీఆర్ఎస్ పార్టీలో చేర్పించారు. ఈ సందర్భంగా వారిని పార్టీలో ఆహ్వానించిన అనంతరం బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ నా గెలుపు కోసం మాదినేని రామనారాయణ ను ఎన్నికల అయ్యేంతవరకు వైరా నియోజకవర్గంలోనే ఉండాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మదన్ లాల్ ను గెలిపించుకొని తర్వాతే బయటికి రావాలని మంత్రి కేటీఆర్ చెప్పి పంపించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని ఆ సంక్షేమ సారధిని ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను చేసుకుంటే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి లో అగ్రబాగన ఉంటుంది. ఇప్పటికే పలు సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్న వాటిని చూసి పలు రాష్ట్రాల ప్రజలు మా రాష్ట్రాల్లో కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుకుంటున్నారని తెలిపారు. కేసీఆర్ ఆశీర్వదించి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా నన్ను పంపించారని నా కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మదన్ లాల్ కోరారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మళ్ళపాటి సీతారాములు ,దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, వైరా మార్కెట్ చైర్మన్ పసువులేటి మోహనరావు, కౌన్సిలర్లు వనమా విశ్వేశరరావు, డాక్టర్ కోటయ్య, మాది నేని సునీత ప్రసాద్ ,భూమాత కృష్ణమూర్తి, డాక్టర్ కాపా మురళీకృష్ణ, బీఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు మద్దెల రవి, మహిళా పట్టణ అధ్యక్షురాలు బానోత్ సక్కుబాయి ,జడ్పీ కో ఆప్షన్స్ సభ్యుడు లాల్ మహమ్మద్ ,రామాలయ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు ,మిట్టపల్లి నాగేశ్వరరావు, శీలం వెంకటరామిరెడ్డి, మోరంపూడి ప్రసాద్, కొత్త వెంకటేశ్వరావు, మాది నేని దుర్గాప్రసాద్ ,వనమా చిన్ని ,వైరా సొసైటీ డైరెక్టర్ దొంతేబోయిన వెంకటేశ్వరరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, మేడూరి రామారావు, చిలకా కోటయ్య, ఏదునూరి శ్రీనివాసరావు, మరికంటి శివ ,ఆదూరి ప్రేమ్ కుమార్, గుజ్జర్లపూడి దేవరాజ్, గూగులోత్ శివ. దాసరి శ్రీనివాసరావు. మూల దుర్గాప్రసాద్, మణిదీప్, మాదినేని లక్ష్మీనారాయణ, పుప్పాల అనంతరామయ్య, రంగా సత్యనారాయణ ,మాదినేని నాగరాణి,సిగవరపు నరేష్,మడుపల్లి క్రిష్ణా,నల్లగొండ నాని,అనుమెలు సైదులు, చాట్ల దానయ్య ,వల్లేపు రాము ,నందిగా మనోహర్.మాచర్ల శంకర్,వీరబాబు,గద్వాల రాజేష్,యంద్రతి గోపాలరావు,ఏలేయ్య తదితరులు పాల్గొన్నారు.

# పినపాక గడ్డ కాంగ్రెస్ అడ్డా

... పినపాక లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి
... మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం
... కాంగ్రెస్ పార్టీలోకి పలు కుటుంబాల చేరిక
... ఆహ్వానం పలికిన ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు



**ఆళ్లపల్లి, నవంబర్ 2 (మనం న్యూస్):** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం రామనర్సయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తలతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా పినపాక ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత హామీలు ప్రకటిస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలతో ప్రజలను మోసం చేస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైంది అని అన్నారు. పినపాక గడ్డ కాంగ్రెస్ అడ్డా అని పినపాక గడ్డపై మరోసారి కాంగ్రెస్ జెండా ఎగురవేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచి కార్యకర్తలను మోసం చేసి బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న ఎమ్మెల్యేకు ప్రజలే గుణపాఠం చెప్పబోతున్నారని వారు అన్నారు. కెసిఆర్ తొమ్మిది సంవత్సరాల పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. సామాన్య ప్రజలకు సమన్వయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని బడుగు, బలహీన వర్గాల తో పాటు రైతులకు, యువతకు బంగారు భవిష్యత్తు ఏర్పాటు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఈ సందర్భంగా వారు తెలిపారు. అనంతరం మండల పరిధిలోని మర్కోడు గ్రామంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారిని పాయం వెంకటేశ్వర్లు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పడిగే సమ్మయ్య, వాసం శ్రీకాంత్, పాయం సత్యనారాయణ, తాళ్లపల్లి చిరంజీవి, ఉల్లోజ్ భరత్, గోగ్గల శ్రీను, గోగేల వసంతరావు, గౌగ్గల భాస్కర్, కెక్కెర్ల సునీత, చంద్రం, వాసం సుశీల, సదానందం, ముత్తిలింగం, నులకతాటి శ్రీను, సర్పంచులు గలిగా సమ్మక్క, గోగ్గేల నందిని, తెల్లం జాని, తదితరులు పాల్గొన్నారు.

# కందాలకు జేజేలు పలుకుతున్న ప్రజలు

## – కూసుమంచి మండలంలో విస్తృత ప్రచారం చేస్తున్న కందాల



**కూసుమంచి , నవంబర్ 2 ( మనం న్యూస్ )** :కూసుమంచి మండలంలో విస్తృత ప్రచారం చేస్తున్న కందాల , పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి కూసుమంచి మండలం సీత్లీ తండా,మందడినర్సయ్యగూడెం,బికారి తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అదేవిధంగా ఈశ్వర మాదారం, రాజుపేట, రాజుపేట బజార్, తదితర గ్రామాల్లో కందాలకు ప్రజలు జననిరాజనం బలికారు ,జేజేలు పలికారు, సీత్లీ తండాకి చెందిన 8 కుటుంబాలు కందాళ సమక్షంలో పార్టీ లోకి చేరారు. కందాల ఉపేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత ఎన్నికల సమయంలో వచ్చినప్పుడు మీకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతాను, త్వరలో మీరు అడిగిన ప్రతి ఒక్క పని చేస్తాను. పాలేరు నియోజకవర్గం లోని ప్రతి ఊరు నా సొంత ఊర్లు,నేను మీ బిడ్డను,మీరు ఎప్పుడొచ్చిన,ఎక్కడికొచ్చిన,ఏం కావాలన్నా చేసేది మీ ఉపేందర్ రెడ్డి.. ఒక్కడు మాత్రమే. అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ , డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, కల్లూరుగూడెం సొసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు, పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య ,ఆశి పాషా , ఎంపీటీసీ మోదుగు వీరభద్రం, జరుపుల బిక్షం నాయక్, మంగమ్మ, పాల్యారామ్మూర్తి నాయక్, చాట్ల పరశురాం ,రామ సహాయం బాలకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుపై ఓటు వేసి మీ ఇంటివాడిగా నన్ను ఆశీర్వదించండి

## కెసిఆర్ సహకారంతోనే మధిర పట్టణం లో కోట్లాది రూపాయల అభివృద్ధి :బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు



**మధిర,నవంబర్2(మనం న్యూస్)** :కారు గుర్తుపై ఓటు వేసి మీ ఇంటివాడిగా ఆశీర్వదించాలని ఓటర్లను బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు అభ్యర్థించారు. గురువారం మధిర మున్సిపాలిటీలోని 9, 10 వార్డుల్లో గడపగడపకు వెళ్లి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే కెసిఆర్ సహకారంతోనే మధిర పట్టణం లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నాం అన్నారు. ఇప్పటికే 100 పడకల ఆసుపత్రి నిర్మాణం సహా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటు మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం, ఇండోర్ స్టేడియం ఏర్పాటు లాంటి అభివృద్ధిని మధిర పట్టణానికి అందించిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసిఆర్ కిట్ లాంటి ఎన్నో అద్భుతమైన సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచే విధంగాపరిపాలనందించినటువంటి ఘనత కేసిఆర్ గారికే దక్కుతుందన్నారు, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 24 గంటలు పాటు విద్యుత్ సరఫరా అందించిన రాష్ట్రం ఒక తెలంగాణ మాత్రమే అన్నారు. తిరిగే మళ్ళీ అధికారంలోకి రాగానే అర్హులైన పేద మహిళలందరికీ రూ.400/- రూపాయలకే గ్యాస్ సిలిండర్లు అందించడం జరుగుతుందని అలానే అన్నపూర్ణ పథకం కింద తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం సరఫరా చేయటం జరుగుతుందన్నారు. ఆరోగ్య రక్ష కింద రూ. 15 లక్షల వరకు ఆరోగ్యశ్రీని వర్తింప చేయడం జరుగుతుందని, కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి దీమా కింద ఐదు లక్షల రూపాయలు బీమా సౌకర్యం కల్పించడం కూడా జరుగుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాతా మధుసూదన్ గారి సమక్షంలో భారీగా పార్టీ చేరికలు



**తిరుమలాయపాలెం నవంబర్ 2 మనం న్యూస్ :** ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పిలుపు మేరకు వారి సొంత గ్రామమైన పిండిప్రోలు గ్రామానికి చెందిన పలు కుటుంబాలు సిపిఎం, ఎమ్మెల్ ప్రజా పంద మరియు కాంగ్రెస్ పార్టీలకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ గారు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పాలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కందాల ఉపేందర్ రెడ్డి గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీలో చేరిన కార్యకర్తలను, గ్రామస్తులను కోరారు. పార్టీలో చేరిన వారిలో రాయిండ్ల ముత్తయ్య, కత్తుల సాగరు, బొట్ల గురుస్వామి, పాలవాయి నాగరాజు, కత్తుల తిరుమలరావు, రాయిండ్ల వెంకన్న, పాలవాయి లచ్చయ్య, పేరాల లక్ష్మయ్య, కలపాల నాగేశ్వరరావు, పాలవాయి గురమ్మ, ఆరంపల విరన్న, నాతి పాపారావు, రాయిండ్ల రామకృష్ణ, కత్తుల వేణు, పాలవాయి బాలరాజ్, సుంకూర్ విజయ్ కుమార్ గార్లు ఉన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో జరుగుతున్న అభివృద్ధి చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాష బోయిన వీరన్న పిండిపోలు గ్రామ శాఖ బిఆర్ఎస్ అధ్యక్షులు పరికపల్లి శేఖర్ జిల్లా యువజన అధ్యక్షుడు చింత నిప్పు కృష్ణ చైతన్య , తాళ్లూరి జీవన్ ఎంపీటీసీ పులుగుజ్జు వెంకటేశ్వర్లు తిరుమలాయపాలెం మండలం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు కుమార్ బిఆర్ఎస్ మండల కిన్నెర రమేష్, అయిలపొంగు వెంకన్న, కత్తుల రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఎర్రుపాలెం ఎస్ సి కాలనీ నందు ఇంటింటి ప్రచారం

**ఎర్రుపాలెం, నవంబర్2(మనం న్యూస్):** ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ కాలనీ నందు గడపగడపకు కాంగ్రెస్ 6 గ్యారంటీల కార్యక్రమాన్ని స్థానిక నాయకులు నిర్వహించారు.

ఈ సందర్బంగా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి గవర్నమెంట్ ఏర్పాటు చేసిన 100 రోజులలో 6 గ్యారంటీలను అమలు చేస్తుందని వివరించారు. పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మరియు సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క తమ సంతకాలు చేసి గ్యారంటీ కార్డ్స్ ఇచ్చారని ఈ పథకాలు కచ్చితంగా అమలు జరుగుతాయి అని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, భద్రాచలం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అయిలూరి వెంకటేస్వరరెడ్డి,పీ సి సి సభ్యులు శీలం ప్రతాప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు శీలం శ్రీనివాసరెడ్డి, బండారు నరసింహారావు, మండల సీనియర్ నాయకులు అనుమోలు కృష్ణారావు, సొసైటీ చైర్మన్ కడియం శ్రీనివాసరావు,మీడియా ఇంచార్జ్ మల్లెల లక్ష్మణ రావు,సూరం శెట్టి భాస్కరరావు, మధిర అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్ గాంధీ, మహిళా అధ్యక్షురాలు గంటా తిరుపతమ్మ, ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ భాష, స్టేట్ మీడియా ప్రధాన కార్యదర్శి అనుమకొండ భార్గవ్, మండల నాయకులు బొర్రా నారాయణ, వెజేడ్ల సాయి, క్లస్టర్ ఇంచార్జ్ గూడేటి బాబురావు, దేవరకొండ వెంకట రత్నం, యన్నం పిచ్చిరెడ్డి, జానకి శివ, షేక్ ఇస్మాయిల్, రావూరి నాగబాబు, మేరీ చెన్నయ్య, తక్కెళ్లపాటి వెంకటేశ్వర్లు, గూడేటి మోహన్ రావు, దేవరకొండ సుధాకర్, ఆకుల నాగేశ్వరరావు, గ్రామ ఎస్ సి సెల్ దేవరకొండ చిన్న వెంకటేశ్వర్లు, దేవరకొండ అనిల్ కుమార్, పగిడిపల్లి స్వామి, వాసు, గూడేటి వెంకటేశ్వర్లు, దేవరకొండ ఏడు కొండలు, పత్తిపాటి కోటేశ్వరరావు, శ్రీపాలశెట్టి శ్రీనివాసరావు గూడేటి సతీష్ కుమార్, మేసుపోగు వేణు, సూరంశెట్టి రాజేష్, దేవరకొండ లక్ష్మణరావు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం జన్మదిన వేడుకలు



**మధిర, నవంబర్2(మనం న్యూస్):** ప్రముఖ వైద్యులు , టీటీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం జన్మదిన వేడుకలను వారి స్వగృహం నందు భట్టి విక్రమార్క సతీమణి , అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాసిరెడ్డి రామనాథ%శీ% పుట్టినరోజు పురస్కరించుకొని కేక్ ని కట్ చేసిన అనంతరం వారి దంపతులకు ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు టిడిపి నాయకులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కోమటిరెడ్డి వెంకటరెడ్డి కమ్యూనిస్ట్ ల జోలికి వస్తే నీ నాలుక చీరేస్తాం

### కర్నాటి భానుప్రసాద్

**నెలకొండపల్లి, నవంబర్ 2 మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కమ్యూనిస్ట్ లకు సీట్లు ఇచ్చేది లేదని అనే అర్హత నీ ఎక్కడిదని నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాద్ అన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ ల జోలికి వస్తే నీ నాలుక చీరేస్తాం అని అన్నారు. మునుగోడు లో జరిగిన ఉపఎన్నికల్లో నీ తమ్ముడు రాజగోపాల్ రెడ్డి ని కమ్యూనిస్ట్ లు ఓడించిన సంగతి అప్పుడే మర్చి పోయినావా అని కర్నాటి భానుప్రసాద్ అన్నారు. కమ్యూనిస్ట్ ల గురించి చులకనగా మాట్లాడితే తెలంగాణ రాష్ట్రంలో తిరగనియ్యమని కర్నాటి భానుప్రసాద్ అన్నారు. విలేకరుల సమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు కనకబండి శీతరాములు, నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, మండల కార్యవర్గ సభ్యులు మాలోతు అయోధ్య, పాలపాటి అశోక్, మల్లేబోయిన ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కొంగర నాగేశ్వరరావు చిత్రపటానికి నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు

**మధిర,నవంబర్2(మనం న్యూస్):** మధిర మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి మందడపు రామారావు మామ కొంగర నాగేశ్వరరావు దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ , జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, ఏనుగు వెంకటేశ్వర్లు, మందడపు రాణి , జిల్లా సమితి సభ్యులు చావ మురళి కృష్ణ, ఏఐఎస ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, మచ్చ పద్మ, స్రవంతి, మందడపు అనుష తదితరులు నివాళులర్పించారు.

## నేలకొండపల్లి నాయి బ్రాహ్మణ సంఘం స్వచ్ఛంద మద్దతు కందాళ కేసంఘ అధ్యక్షులు పుల్లయ్య



**నేలకొండపలి:** నేలకొండపల్లి నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కుమ్మరికుంట్ల పుల్లయ్య ,వారితో పాటుగా 16 కుటుంబాలు ఈరోజు ఖమ్మం సాయి గణేష్ నగర్ క్యాంప్ కార్యాలయంలో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో %దీ=చా% పార్టీ లోకి చేరారు. చెరువు మాదారం గ్రామానికి చెందిన మత్స్య సహకార సంఘం అధ్యక్షులు మొహమ్మద్ ఖాసిం కూడా సాయి గణేష్ నగర్ క్యాంప కార్యాలయంలో పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ రాయపూడి నవీన్ ,రాజారాంపేట సొసైటీ చైర్మన్ పగిడిపత్తి శ్రీనివాస్ షేక్ హుస్సేన్ తదితరులుపాల్గొన్నారు.

# మహబూబాబాద్

## ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న బానోత్ శంకర్ నాయక్



**మహబూబాబాద్, నవంబర్ 2(మనం న్యూస్):** మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని టిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. గురువారం మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని 4 వార్డు గాంధీపురం లో శంకర్ నాయక్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గత రెండు రోజులుగా మండలాలను చుట్టి మహబూబాబాద్ పట్టణంలో గురువారం నుంచి విస్తృతంగా నాలుగు ఒకటి రెండు వార్డులలో కలియతిరిగారు. మహబూబాద్ పట్టణం ఎంతగా అభివృద్ధి చెందడానికి బిఆర్ఎస్ పార్టీ కారణమంటూ ప్రతి గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలను గుర్తుచేస్తూ మరో మారు టిఆర్ఎస్ పార్టీ ఆదరించాలని మూడోసారి టిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే అందరికీ అండగా నిలుస్తుందని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. బాహుబలి గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీ అయిందని టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చినాక మున్సిపల్ తీసుకొచ్చుకున్నామని అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ తో కలిసి మున్సిపల్



చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, గద్దె రవి, చిట్యాల జనార్ధన్, యాళ్ల మురళీధర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ చల్లాల ఉమ యాకయ్య, బిఆర్ఎస్ నాయకులు కర్పూరపు గోపి, ఇంఛార్జీలు, స్థానిక నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హరి హర క్షేత్రం ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**తొర్రూర్ నవంబర్ 2(మనం న్యూస్):** తొర్రూరు డివిజన్ కేంద్రం నుండి జిల్లా కేంద్రం కు వెళ్లే మార్గం లో కే వి బి నగర్ లో ఉన్న హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయం వార్షికోత్సవ వేడుకలు గురువారం ఆలయ నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేరళ అర్చకులు రాజేష్ నంబూద్రి,ఆలయ అర్చకులు మధు శర్మ లు గణపతి హెూమం స్వామి వారికి అభిషేకాలు కలశ పూజ ఆలయ శుద్ధి చేసారు.అనంతరం పులిహెూర ప్రసాద వితరణ చేసారు.ఈ కార్యక్రమం లో దారం ప్రసాద్ దంపతులు ,చిత్తలూరి సతీష్ ,బిజ్జాల వెంకట రమణ,వల్లపు మధు, కాంతాల సోమిరెడ్డి చిత్తలూరు సతీష్ ఇమ్మడి రాంబాబు రేగురు శ్రీనివాస్ బిజ్జాల శ్రీనివాస్, చీదర వీరన్న వనమాల సురేష్,కృపాకర్ రాజు, దొడ్డ రఘు, చిదురాల చంద్రయ్య, ముత్తోజు సత్యనారాయణ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## ఎంఎస్ రెడ్డి కుటుంబానికి పినిరెడ్డిగూడెం వాసుల ఆర్థిక సహాయం



**గార్ల నవంబర్ 2(మనం న్యూస్):** ఇటీవల అనారోగ్యంతో మరణించిన డాక్టరు ఎంఎస్ రెడ్డీ కుటుంబంన్ని పినిరెడ్డిగూడెం వాసులు పరామర్శించి వారి కుటుంబానికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఆర్థిక సహాయం చేసిన వారిలో పిన్నిరెడ్డీగూడెం గ్రామ వాసులు ఇందుర్తి వెంకట్ రెడ్డీ, బూర్ల మల్లేష్, పెంట్యాల శ్రీనివాసు. కర్ణాకర్ రెడ్డీ, ఉపేందర్ రెడ్డీ, పొలంపల్లి బిక్షపతి, బూర్ల కొండల్, సావిటి వీరయ్య మేస్త్రి,వాసుదేవ రెడ్డీ, ఇతరులు ఉన్నారు.

## గాయపడిన జ్యోతిని పరామర్శించిన సిపిఎం నాయకులు



**గార్ల నవంబర్ 2 (మనం న్యూస్):-** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాలలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు అధికారులు కృషి చేయాలని సిపిఎం ఐద్వా మండల కార్యదర్శులు కందునూరి శ్రీనివాస్ అలవాల సత్యవతిలు కోరారు. మండల పరిధిలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతి పరురాలు తోకల జ్యోతిని అదే గ్రామానికి చెందిన అధికార పార్టీకి చెందిన కొందరు కార్యకర్తల దాడిలో గాయపడి స్థానిక సిహెచ్ సి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జ్యోతిని గురువారం సిపిఎం నాయకులు పరామర్శించారు. అధికార పార్టీకి చెందిన కొందరు కార్యకర్తలు ఇల్లందు మీటింగ్ కు రాలేదని దాడి చేసి గాయపరిచారని బాధితురాలు జ్యోతి సిపిఎం మహిళ సంఘం నాయకుల ముందు వాపోయారు.దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని న్యాయం చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు భాధితురాలు జ్యోతి తెలిపారు.బాధితురాలును పరామర్శించిన వారిలో కె వి పిఎస్, డివైఎఫ్ ఐ జిల్లా నాయకులు సిహెచ్. ఎల్లయ్య, వి.కొండయ్య తదితరులు ఉన్నారు.

## ఎంపీ మాలోత్ కవితను కలసి నాయకులు



**దంతాలపల్లి సెప్టెంబర్02 (మనం న్యూస్) :** మహబూబాద్ పార్లమెంటు సభ్యురాలు మాలోతు కవిత దంతాలపల్లి మీదుగా ఉగ్గంపల్లి వెళుతుండగా ఆమెను కలిసిన దంతాలపల్లిలో మీడియా ప్రతినిధులు,భారాస నాయకులు ఎంపీ కవిత కాలు నొప్పితి ఉండగా క్రిందికి దిగలేక పోయిన,ఈ ఎన్నికల ఎమ్మెల్యే రెడ్యానాయాక్ ను అధిక మెజార్టీ తో గెలుపు గురించి ఆమె చేర్చించారు,రెడ్యా గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు పంతం విజయందర్,భారస నాయకులు యువజన విభాగం మండల ఉపాధ్యక్షులు అనపర్తి వీరన్న,కుమ్మరికుంట్ల వార్డు మెంబర్ నాయకులు పాక ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీ భరోసా : ఎమ్మెల్యే రెడ్యా నాయక్



**మరిపెడ, నవంబర్ 2(మనం న్యూస్):** దివ్యాంగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలోని భార్గవ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గం లోని దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి రెడ్యా నాయక్ ముఖ్యఅతిగా హాజరై మాట్లాడారు. పక్క రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలోనే దివ్యాంగుల పింఛను అధికంగా అందుతుందని పేర్కొన్నారు. రిజర్వేషన్ లలో సైతం 3శాతం నుండి 5శాతం పెంచిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గ్రూప్స్ కి ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు ఉచితంగా బిఆర్ఎస్ ప్రభుత్వము ఉచితంగా కోచింగ్ ఇవ్వనుందన్నారు. వంద శాతం రాయితీ తో వికలాంగులకు రూ.1లక్ష 25వేలు స్కూటీలు, వికలాంగుల వివాహ ప్రోత్సాహ బహుమతిగా రూ. లక్ష కల్యాణ లక్ష్మీ పథకంతో పాటు రూ.1లక్ష25వేలు అందజేయనుందని తెలిపారు. కాంగ్రెస్, బీజేపి పాలిత రాష్ట్రాల్లో దివ్యంగుల పింఛను 1000 రూపాయలు ఇస్తున్నారని తెలిపారు. జాతీయ రాజకీయ పార్టీల దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని అన్నారు. దివ్యాంగులు తగిన బుద్ధిచెప్పి సీఎం కేసీఆర్ సారథ్యంలోని బిఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేసి డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్. రెడ్యా నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరందివ్యాంగులతో కలిసి రెడ్యా నాయక్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, మరిపెడ మున్సిపాలిటీ చైర్పర్సన్ గుగులోతు సుందరకుమారి,7 మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు,చైర్మన్ లు,పార్టీ అధ్యక్షులు, సర్పంచులు,ఎంపీటీసీలు,పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## పాలకుర్తి లో బిజెపి గెలుపు ఖాయం



**తొర్రూరు, నవంబర్ 2 (మనం న్యూస్):**రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో కమలం జెండా ఎగురవేయడం ఖాయమని వరంగల్, మానుకోట పార్లమెంటు ఎన్నికల ఇంచార్జీ, బెంగుళూరు ఎమ్మెల్సీ హెచ్.ఎస్.గోపినాథ్ రెడ్డి తెలిపారు. గురువారం తొర్రూరు లో స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ సమావేశం నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభాధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ బీజేపీ అధికారంలోకి వచ్చాక బీసి ని ముఖ్యమంత్రి చేస్తామని హామీ ఇచ్చిన తరువాత బీజేపీ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయింది అని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి లేగా రాంమోహన్ రెడ్డి స్థానికుడు అని, బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు స్థానికులు కారుని, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు చాలా చైతన్యవంతులని ఈసారి ఖచ్చితంగా స్థానికులకే పట్టం కట్టడానికి సిద్ధపడి ఉన్నారని తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి చేసిన అభివృద్ధి శూన్యం అని, బీజేపీ అభ్యర్థి లేగా రాంమోహన్ రెడ్డి గారిని ఆశీర్వదిస్తే ప్రదాని నరేంద్ర మోడీ సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి క్రృషి చేస్తారని తెలిపారు.ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ పూర్తి సమయం కేటాయించి పాలకుర్తి లో కమలం జెండా ఎగురవేసే వరకు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.ఈసమావేశంలో బీజేపీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి మురళీధర్ గౌడ్, పార్లమెంటు కన్వీనర్ తాళ్ళపెళ్ళి కుమారస్వామి, రాష్ట్ర, జిల్లా నాయకులు రంగు రాములు, పరుపాటి రాం మోహన్ రెడ్డి,కొలుపుల శంకర్, కోటేశ్వర్, దుబ్బ రాజశేఖర్,రచ్చ కుమార్, సోమన్న, సాయిని ఝాన్సీ, పల్లె కుమార్, అలిసేరి రవిబాబు, బొచ్చు సురేష్, కమ్మగాని శ్రీకాంత్, రాజేష్, నవీన్, వెంకన్న, యాకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుడు వెంకట్ రెడ్డి కుటుంబానికి రెడ్యానాయక్ పరామర్శ

**దంతాలపల్లి,నవంబర్ 2 (మనం న్యూస్):** మండలంలోని రామానుజపురం గ్రామంలో మృతుని కుటుంబాన్ని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ గురువారం పరామర్శించారు. గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు,పిఆర్టియూ మండల నాయకులు అక్కిరెడ్డి వెంకట్ రెడ్డి బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా వెంకట్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఎమ్మెల్యే నివాళు లర్పించారు.వారి కుటంబసభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట ఎంపిపి ఓలాద్రి ఉమామల్లా రెడ్డి,దంతాలపల్లి మండల రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు ఓలాద్రి మల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ ధర్మారపు నాగయ్య, నాయకులు యేల్లు సత్తిరెడ్డి,పులుసు చంద్రమౌళి, గుండె రామనర్సయ్య,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

మనం
Follow : @Manamnews
శుక్రవారం | ఖమ్మం
03 | 11 | 2023
www.manamnews.com
epaper.manamnews.com
ఖమ్మం

# ఎమ్మెల్యే శంకర్ నాయక్ భూకబ్జాకోరు

**ఆయనకు ఓట్లు కాదు కోట్లు ముఖ్యం**
**మానుకోటలో పేదల గుడిసెల పై 17వ సారి దాడి**
**దాడులకు బెదరం పోరాటం ఆపం**
**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సుంకరి వీరయ్య జి నాగయ్య వెల్లడి**



**మహబూబాబాద్ నవంబర్: 02 (మనం న్యూస్) :** రాజ్యాంగబద్ధంగ పేదలు తమ హక్కుల సాధనలో భాగంగా ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నివసిస్తుండగా ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ దళిత, గిరిజన, పేదగుడిశ వాసులపై అధికార యంత్రాంగంతో దాడులు దౌర్జన్యం చేయిస్తూ ఖాళీ చేయిస్తు ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తున్నాడని ఇదేమిటని ప్రశ్నిస్తే గుడిసె వాసులు నాన్ లోకల్ వారిని అంటున్నాడని, శంకర్ నాయక్ నాన్ లోకల్ కాదా ఆయనకిక్కడ నామినేషన్ వేసే అర్హత లేదు అని హెచ్చరించారు. మహబూబాబాద్ పట్టణంలో గుడిసెలు వేసిన పేదలందరికీ ఇళ్ల స్థలాలు వచ్చే అంతవరకు సిపిఎం పోరాటం ఆగదని కేసులకు దాడులకు భయపడేది లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సుంకర వీరయ్య ,జీ నాగయ్య హెచ్చరించారు. మహబూబాబాద్ పట్టణంలో కొరివి రహదారిలో సిపిఎం ఆధ్వర్యంలో పేదలు వేసినా గుడిసెల ను గురువారం తెల్లవారుజామున పోలీసు యంత్రంగా 17 వ సారిమళ్ళీ నే లమట్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర సిపిఎం నాయకులు సుంకర వీరయ్య, జీ నాగయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ బృందం నేలమట్టమైన గుడిసెలను సందర్శించి గుడిశ వాసులను పరామర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం మానుకోట పట్టణంలోని పెరుమాండ్ల జగన్నాథం భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సుంకరి వీరయ్య మాట్లాడుతూ. మహబూబాబాద్ పట్టణంలో కొరివి రహదారిలో ఉన్న ప్రభుత్వ భూమిలో పేదలు సుమారు రెండువేల మంది గుడిసెలు వేసుకుని ఏడాది కాలంగా నివసిస్తున్నారని అన్నారు . మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ప్రభుత్వ యంత్రాంగంతో ఆ గుడిసె వాసులపై 17 సార్లు దాడులు చేయించి దౌర్జన్యాలు చేయించి గుడిసెలు దగ్ధం చేయించి దుర్మార్గంగా వ్యవహరించారని అన్నారు. విద్యావంతుడు ఇంజనీరింగ్ గిరిజన సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ గిరిజన దళిత పేదలు గుడిసె వాసులపై ఇంత కక్షపూరిత ధోరణి ఎందుకని ప్రశ్నించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలోనే పేదలకు ఇళ్ల స్థలాలని ఇస్తామని అని ప్రకటించగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ పేదలు వేసుకున్న గుడిసెను ఖాళీ చేయించి దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నాడని అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో 19 జిల్లాల్లో 69 కేంద్రాల్లో సిపిఎం ఆధ్వర్యంలో పేదలు గుడిసెలు వేసుకున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ మానుకోటలో ఎమ్మెల్యే భానోతే శంకర్ నాయక్ పేదల గుడిసెలను కూల్చి వేస్తున్నారని వారిని నానా రకాలుగా వేధింపుల గురి చేసి కేసులు పెట్టి జైల్లోకి పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలెక్టర్లు పోలీసులు అధికార యంత్రాంగం ఉన్నప్పటికీ ఎక్కడా గుడిసెలపై దాడులు చేసిన సంఘటనలు లేవని మహబూబాబాద్ వరంగల్ లో ఇద్దరు ఎమ్మెల్యేలు పేదల గుడిషులు ఖాళీ చేఇంచి అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని పేదలు ఖాళీ చేయించిన తర్వాత ఆ భూములను కబ్జా చేయాలని చూస్తున్నారని విమర్శించారు . గిరిజన సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే శంకర్ నాయక్ తమ బతుకులు బాగు చేస్తాడని గిరిజనులు దళితులు ఎంతో ఆశగా ఎదురు చూశారని వారి ఆశలు అడియాశలు అయ్యాయని అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గం లో రెండోసారి గెలిచిన ఎమ్మెల్యే శంకర్ నాయక్ భూ కబ్జాకోరుగా మారాడని ల్యాండ్ గ్రాబర్ అవతారం ఎత్తి అందిన కాడికి ప్రభుత్వ ప్రైవేటు భూములను ఆక్రమించుకుని అమ్ముకొని కోట్లు గడుస్తున్నాడని దుయ్యబట్టారు. శంకర్ నాయక్ అండదండలతో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను సిపిఎం ఆధ్వర్యంలో పేదలు గుడిసెలు వేసి కొన్ని నివసిస్తున్నారని అన్నారు. ఆ ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేయడం మూలంగానే అంబేద్కర్ భవనానికి ధోబి గాట్లకు జిల్లా కలెక్టర్ వచ్చి శంకుస్థాపన చేయగలిగాడని లేకుంటే ఎప్పుడో కబ్జాయి ఉండేవని అన్నారు. పేదలు ఆక్రమించిన భూములను ఖాళీ చేయించి ఏమీ లేదు తాను ఆక్రమించుకోవాలని చూస్తున్నాడని విమర్శించారు. అక్కడ 200 ఎకరాల భూమి ఉన్నదని అంబేద్కర్ భవనానికి ధోబి గాట్లకు 20 ఎకరాలు కేటాయించిన ఇంకా 180 ఎకరాలు పేదలకు పంచవచ్చు అన్నారు . ఒకవైపు ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఎన్నికల ప్రచారంలో తిరగకుండా ఎమ్మెల్యే అధికార యంత్రాంగాన్ని ఉసిగొలిపి పేదల భూములు కబ్జా చేయాలని చూస్తున్నాడని ఎమ్మెల్యేకు ఓట్లు ముఖ్యం కాదు కేవలం కోట్లు ముఖ్యమని విమర్శించారు . ఎమ్మెల్యే శంకర్ నాయక్ కనీసం ఎన్నికల భయం కూడా లేదని భూదాహంతో పేదల భూములకు ఎసరు పెట్టాడని విమర్శించారు. ఎమ్మెల్యేకు పదవి కూడా అక్కర్లేదని భూములు కబ్జా చేస్తే చాలని అన్నారు. పేదల భూములను కబ్జా చేయాలని చూసే కబ్జాకోర్లను సిపిఎం సహించేది లేదని అన్నారు . వరంగల్ ఉమ్మడి జిల్లాలో సిపిఎం చరిత్ర తెలిసిన వారు ఎవరు పేదల గుడిసెల జోలికి రారు అని ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఏకపక్షనా మొండిగా పేదల భూములను కబ్జాకు ప్రయత్నిస్తున్నాడని అన్నారు. గుడిసె వాసులకు ఎర్రజెండా అండగా ఉంటుందని సిపిఎం అండగా పోరాడుతుందని అన్నారు. సిపిఎం లో కేసులు పెట్టె నాయకుడు లేడు దాడులకు గురి కానీ నాయకుడు లేడని ప్రభుత్వ యంత్రాంగం దాడులు దౌర్జన్యాలో కేసులకు భయపడేదీ లేదని పేదలకు భూములు దక్కినంతవరకు పోరాడుతామని అన్నారు . రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా టిఆర్ఎస్ ఓటమి కోసం కెసిఆర్ ను గద్దె దించడం కోసం వరంగల్ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ మానుకోట ఎమ్మెల్యే శంకర్ నాయక్ కంకణం కట్టుకుని తిరుగుతున్నట్లుగా ఉన్నదని ఏద్దేవ్వ చేశారు . వారి భూ కబ్జాలు దాడులు దౌర్జన్యాలు ఆపకపోతే రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఇక్కడే తిరుగుబాటు మొదలవుతుందని అన్నారు. రెవెన్యూ అధికార యంత్రాంగం ఎమ్మెల్యేల ఒత్తిడికి తల వగవద్దని అన్నారు. భవిష్యత్తులో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడుతుందని అధికారులు గుర్తుంచుకోవాలని అన్నారు. జి నాగయ్య మాట్లాడుతూ దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి అనే అనే చందంగా ఎమ్మెల్యే ఉన్న ఒక నెల రోజుల్లో ఆయన వందలాది ఎకరాల భూములను కబ్జా చేయడం కోసం తన అధికారాన్ని వినియోగిస్తున్నారని విమర్శించారు ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఓట్లు ముఖ్యం కాదు భూములు కోట్లు ముఖ్యమని విమర్శించారు ఎమ్మెల్యే బినామీల పేరుతో వందలాది ఎకరాల భూములు సేకరించాలని కోట్లాది రూపాయలు కూడా పెట్టుకున్నాడని విమర్శించారు. గుడిసె వాసులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తాము ఎమ్మెల్యే శంకర్ నాయక్ విన్నవించా గా గుడిసెలు వేసిన వారంతా నాన్ లోకల్ అని వాళ్ళు ఇక్కడి వాళ్ళు కాదని వాళ్లకు భూములు ఇచ్చేది లేదని అంటున్నాడని ఎమ్మెల్యే శంకర్ నాయక్ మానుకోట లోకల్ కాదు కదా ఆయన నాన్ లోకల్ కదా ఊకల్ నుంచి వచ్చి ఇక్కడ నామినేషన్ ఎలా వేస్తాడు నామినేషన్ వేయకుండా వెళ్ళిపోవాలని హెచ్చరించారు నాన్ లోకల్ అయినా ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఇక్కడ పోటీ చేసే నైతికత లేదని అన్నారు . ఇప్పటికైనా ఎమ్మెల్యే శంకర్ నాయక్ వరంగల్ ఎమ్మెల్యే నన్నప్పుడు నరేందర్ తమ వైఖరి మార్చుకొని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని లేదంటే ప్రజా ద్రోహులుగా బిఆర్ఎస్ వ్యతిరేకులుగా సీఎం ను గద్దె దించినవారుగా మిగిలిపోతారని హెచ్చరించారు . ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య ఆకుల రాజు గునిగంటి రాజన్న శెట్టి వెంకన్న అల్వాల వీరన్న ఆంగోతి వెంకన్న బానోతు సీతారాం నాయక్ సమ్మెట రాజమౌళి పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం పాల్గొన్నారు.

## పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

### ఏఐసీసీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ శారద





**తొర్రూర్ నవంబర్ 2 (మనం న్యూస్):** తొర్రూర్ మండలంలోని అరిపిరాల గ్రామంలో గల శ్రీ కోటిలింగాల స్వామి ఆలయం నందు గురువారం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మామిడాల యశస్విని గెలుపు కోరుతూ స్వామి వారికి 101 కొబ్బరికాయలు కొట్టి తదనంతరం గ్రామంలోని స్థానిక బొడ్రాయి వద్ద పూజాకార్యక్రమాన్ని నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ స్కీములను గ్రామంలో గడప గడపకు తిరిగి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి శారద పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ దృష్ట్యా ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ స్కీములను ప్రజల్లోకి తీసుకెళ్తూ వారిని చైతన్యవంతులు చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే విధంగా కృషి చేయాలని పిలుపునిస్తూ అధికారం చేపట్టిన వెంటనే 6 గ్యారంటీ స్కీములను అమలు చేయడం జరుగుతుందని తెలుపుతూ సబ్బండ కులాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొంటూ గడపగడప ప్రచారంలో ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరేయడం ఖాయంమన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలిఉష , మండల మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శీలంహరిత, మండల నాయకురాలు బొలగాని స్వర్ణ,గ్రామ మాజీ సర్పంచ్ సోమారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లపు నారాయణ,రావుల కిషన్ రెడ్డి, దాసరి దశరథ,రావుల రణధీర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు తోట అశోక్, లింగన్న,లక్ష్మణ్, మేరసురేష్,వెంకన్న,రాములు,పురుమమధు,గద్దల ఐలోని, సుంచు యాకయ్య,గద్దల మధు,మున్నా మరియు రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం అమ్మకాలపై ఆకస్మిక తనిఖీ చేపట్టాలి



**మహబూబాబాద్ నవంబర్ 2(మనం ప్రతినిధి):-** జిల్లాలో మద్యం అమ్మకాలపై దృష్టి పెట్టాలని ఆకస్మికతనిఖీలు చేపట్టి కేసులు బుక్ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక ఆదేశించారు. గురువారం ఐ డి ఓ సి లోని కలెక్టర్ సమావేశ మందిరంలో మద్యం విక్రయాలు నగదు పంపిణీలు ఇసుక తరలింపు పలు సమస్యలపై సంబంధిత అధికారులతో జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ తో కలిసి సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని అధికారులు ఆకస్మిక దాడులు చేపట్టాలని ఆదేశించారు. ప్రధానంగా గూడూరు మండలం పై సమీక్షిస్తూ 51 పోలింగ్ స్టేషన్లో పరిధిలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు గూడూరు మండలంలో 39 గ్రామపంచాయతీలు ఉండగా అందులో 84 హెబిటేషన్లు ఉన్నాయని 150 బెల్ట్ షాపులు నిర్వహణ జరుగుతున్నదని వివరించగా తక్షణం బెల్ట్ షాపులు మూసి వేయించాలన్నారు. ప్రతిరోజు 900 లీటర్ల అమ్మకాలు జరిగే ప్రాంతంలో కేవలం పదుల సంఖ్యలోనే కేసులు బుక్ చేయడం సరికాదన్నారు. ఇసుక తరలింపు పై మాట్లాడుతూ జాతీయ రహదారులపై ఇసుక ట్రాక్టర్లు కనిపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలోని గోడౌన్స్ సినిమా హాల్స్ తనిఖీ చేయాలని బ్యాంకుల ఖాతాలు లావాదేవీలపై దృష్టి పెట్టాలన్నారు ఎస్ ఎస్ టి టీమ్స్ విస్తృతంగా వినియోగించుకోవాలని ఓటర్ల జాబితాలో పోలింగ్ స్టేషన్లపై సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలన్నారు. పోలింగ్ స్టేషన్ల భద్రతకై మన ఊరు మన బడి పాఠశాలల పరిధిలో ఉన్న వాటికి కాంపౌండ్ నిర్మాణం చేపట్టాలని లేని పాఠశాలలకు బార్కేటింగ్ చేయించాలన్నారు. పోడు పట్టాల సమస్య లేదని అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తేగా పోలింగ్ మార్జిన్స్ కొద్దిగా తేడాలు ఉన్నచోట అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పెట్రోల్ బంక్స్ నిర్వహణపై దృష్టి పెట్టాలని ఆకస్మిక తనిఖీలు చేపట్టాలన్నారు. అనంతరం బైండ్ ఓవర్ కేసులు వనరల్ బుల్ మ్యాపింగ్ క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల పై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ చెన్నయ్య మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారిని నర్మద తాసిల్దార్ లు, ఎంపీడీవోలు పోలీస్ అధికారులు ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అరాచకాలకు, అవినీతికి ఖమ్మం నిలయం

**సామాన్యులు బతకలేని పరిస్థితి దాపురించింది**
**ఆర్యవైశ్యులకు, ముస్లిలకు, అన్ని వర్గాలకు అండగా ఉంటా**
**మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు**
**మేకవన్నె పులి పువ్వాడ అజయ్ : పొంగులేటి విమర్శ**

**ఖమ్మం, నవంబర్ 2(మనం బ్యూరో):** వామపక్ష భావజలంతో నైజాంకి వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర వున్న ఖమ్మం నేడు అరాచకాలకు, అవినీతికి, భూ కబ్జాలకు ఆలవాలమైదని, ఎక్కడ చూసినా అరాచకాలు, భూఆక్రమణలతో సామాన్యులు బతకలేని పరిస్థితి దాపురించిందని మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని 32 వ డివిజన్లో బొలిశెట్టి నాగేశ్వరరావు అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో తుమ్మలతో పాటు పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ముందుగా తుమ్మల మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన దగ్గర నుండి కాంగ్రెస్ పార్టీని బతికించింది ఆర్య వైశ్యులేనన్నారు. బుధవారం జరిగిన సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఓటమికి భయపడి దిగజారుడు మాటలు మాట్లాడారని విమర్శించారు. పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణను ఏ విధంగా దోపిడి చేశారో రేపు జరగబోయే ఎన్నికల్లో ప్రజలు తెల్చబోతున్నారని, నీ కుటుంబం అవినీతితో రాష్ట్రాన్ని బ్రష్టు పట్టించిందని, దళిత బంధు, బిసి బంధు పేరుతో యస్సీలను, బీసీలను మోసం చేశారని విమర్శించారు. నలభై సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎవరిని వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టలేదన్నారు. ఆర్య వైశ్యులకు, ముస్లింల అండ లేకుండా ఖమ్మంలో ఏ నాయకుడూ కుర్చీ ఎక్కిన చరిత్ర లేదని, గతంలో కూడా ఆర్య,వైశ్యులకు ప్రాధాన్యత ఇచ్చానని, భవిష్యత్తులో కూడా అధిక ప్రాధన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాజకీయ నాయకుని వుండాల్సిన లక్షణాలకన్న భిన్నమైన లక్షణాలు కలిగి వున్న వ్యక్తి పువ్వాడ అజయ్ అని, కక్ష సాధింపు అతని నైజమని అన్నారు. ఏ సామాజిక వర్గం దగ్గరకు వెళితే ఆ పేరు తగిలించుకుని తిరుగుతున్న మేక వన్నె పులి పువ్వాడ అజయ్ అని దుయ్యబట్టారు. రాబోయే ఎన్నికల్లో అభివృద్ధి చేసే నాయకుడు కావాలో అరాచకాలు చేసే నాయకుడు కావాలో ప్రజలు తెలుచుకోవాలన్నారు. బుధవారం జరిగిన సభలో ముఖ్యమంత్రి



మాట్లాడుతూ అరాచకంగా సంపాదించిన డబ్బులతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నారంటూ అన్నారని, తాము అరాచకంగా సంపాదించడానికి మీలాగా ముఖ్యమంత్రులం, మంత్రులం కాదని హితవు పలికారు. మీరే రాష్ట్రాన్ని అడ్డంగా దోచుకున్నారనీ ,నిన్న నీ ప్రసంగం చూస్తుంటే ఓటమిని అంగీకరించినట్లుందని పొంగులేటి పేర్కొన్నారు. తాను శుభకార్యానికి ఇచ్చిన గడియారాలు గురించి కూడా ముఖ్యమంత్రి దిగజారి మాట్లాడారని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు నిన్ను పర్మినెంట్‌గా పాం హౌస్ పరిమితం చేస్తారని ఘాటుగా విమర్శించారు. ప్రశాంతమైన జీవితం గడపాలంటే, అరాచకాలు లేని ఖమ్మాన్ని చూడాలంటే తుమ్మలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సిటి కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుగ్గల ఈశ్వరలింగం, యెర్నేని రామారావు, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, మున్నూరు కాపు సంఘం నాయకులు శెట్టి రంగారావు, పొదిలి రవికుమార్, తాళ్లూరి హనుమంతరావు నాయకులు నాగండ్ల దీపక్ చౌదరి, దొడ్డా నగేష్, వడ్డేబోయిన నర్సింహారావు, కోసూరి రమేష్ గౌడ్, శంకర్ నాయక్, కల్లూరి సోమనాథం,నరాల నరేష్, బాణాల లక్ష్మణ్, రుదావత్ రమాదేవి తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితులపై ప్రేమ ఒలకపోసిన కేసీఆర్

**దళితబంధు ఎందుకు అమలు చేయడం లేదు :సత్తుపల్లి నాయకులు కొండూరు సుధాకర్**

**సత్తుపల్లి టౌన్, నవంబర్ 2(మనం న్యూస్) :** శనివారం కల్లూరు సభలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల పట్ల ఎంతో ప్రేమ ఉన్నట్లు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ ఆవేదన వ్యక్తంచేశారు.గురువారం సత్తుపల్లి పట్టణంలో తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొండూరు సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పై నిప్పులు చెరిగారు. దళిత బంధు పథకం ఓట్ల కోసం తెచ్చిన పథకం కాదు అని పచ్చి అబద్దాలు చెప్పిన కేసీఆర్ 2021 లో హుజురాబాద్ ఎన్నికల్లో దళితుల ఓట్లను గంపగుత్తగా కొనుగోలు చేయడం కోసం తెచ్చిన పథకం దళిత బంధు పథకం కాదా అని ప్రశ్నించారు. శనివారం జరిగిన సభలో కేసీఆర్ మాట్లాడిన 35 నిమిషాల ప్రసంగంలో 20 నిమిషాల పాటు దళిత బంధు పథకం గురించి మాట్లాడిన కెసిఆర్ గడిచిన 4 నెలల క్రితం నియోజకవర్గానికి మంజూరైన 11 వందల దళిత బంధు యూనిట్లను నేటి వరకు ఎందుకు లబ్దిదారులను ఎంపిక చేయలేదో...అందుకు కారణం ఎవరో నియోజకవర్గ దళితులకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఉన్న దళితులందరికి దళిత బంధు ఇవ్వాలని గత నెల 29 న నేను వందలాది మంది దళితులతో కలిసి ధర్నా చేస్తే అందుకు భయపడిన ఎమ్మెల్యే సండ్ర మరుసటి రోజు మంత్రి కేటీఆర్ తో నియోజకవర్గ దళితులందరికి దళిత బంధు ఇస్తానని హామీ ఇచ్చారని ఎద్దేవా చేశారు నేటి వరకు నియోజకవర్గంలో ఉన్న ఎంతమంది దళితులకు దళిత బంధు ఇచ్చారో ఎమ్మెల్యే సండ్ర సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పిన కేసీఆర్ తానే



ముఖ్యమంత్రి పదవి చేపట్టి దళితులను మోసం చేసింది కేసీఆర్ కాదా...? అని ప్రశ్నించారు. దళితులకు మూడు ఎకరాల భూమిని ఇస్తానని చెప్పిన కేసీఆర్ రాష్ట్రంలో ఒక్క ఎకరా భూమి పంచకుండా దళితులను మోసం చేసింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం జనాభా కలిగిన దళితులకు ఒక్క మంత్రి పదవి ఇచ్చి దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన చరిత్ర కేసీఆర్‌ది కాదా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. దళిత సంఘాల నేత మంద కృష్ణ మాదిగ ని 3 నెలల పాటు జేలుకు పంపి దళిత సమాజాన్ని కించపరిచింది కేసీఆర్ కాదా...? అని ప్రశ్నించారు. గతంలో నెరేళ్ళ లో 10 మంది దళిత యువకుల పై అక్రమ కేసులు పెట్టి పోలీసుల చేత చిత్ర హింసలకు గురి చేసింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ దళితులకు ప్రభుత్వం కేటాయిస్తే నేటికి చైర్మన్ పదవిని ఎందుకు భర్తీ చేయలేదో ఎమ్మెల్యే సండ్ర నియోజకవర్గ దళితులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు..కార్యక్రమంలో కొత్తూరు కోటేశ్వరరావు, మందపాటి ముత్తా రెడ్డి , మందపాటి రవీంద్రా రెడ్డి , ఉడతానేని అప్పారావు , గాదిరెడ్డి సుబ్బారెడ్డి , నాయుడు రాఘవ రావు , భాషా నాయక్ , ధరావత్ నాగరాజు , మాగంటి శ్రీనివాసరావు , యంగల సురేష్ , ఇనపనూరి ఉదయ్ కుమార్ , ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### 5న కొత్తగూడెం, ఖమ్మంలో

# కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ

(మొదటి పేజీ తరువాయి)

కోరారు. ఈ 75 సంవత్సరాలలో ఖమ్మం నియోజకవర్గానికి మంత్రి పదవి ఇచ్చినా ఘనత సీఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఖమ్మానికి మెడికల్ కళాశాల పెట్టాలని 75 సంవత్సరాలలో ఏ పార్టీకి ఆలోచన రాకపోవడం దురదృష్టకరమన్నారు. నేను భూమి పుత్రుడిని కాబట్టి ఇక్కడ అభివృద్ధి చేయాలనీ అనిపిస్తుందన్నారు. ప్రత్యర్థి అభ్యర్థి అంటున్నాడు.. ఆయన హయాంలో ఖమ్మంలో వాటర్ ట్యాంకర్ లు తిరిగేవని, అపుడు ఆ సమయంలో నా అక్క, చెల్లెళ్ళు నీటి కోసం ఎంత అవస్థ పడ్డారో మీ మాటల్లోనే తెలుస్తుందన్నారు. ఖమ్మం జిల్లాలో ఏర్పడిన ఏకైక మండలం రఘునాథపాలెంకు రూ.253 కోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధి చేశామన్నారు. నోటిఫికేషన్ రాకముందానే పొట్టల్లో కత్తులు దింపుతున్నారని విమర్శించారు. ఖమ్మంలో మరొకసారి అవకాశం కల్పిస్తే రెండు, మూడు ఇంతలు అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ నిన్న సత్తుపల్లి సభను విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు. దేవుడి దయ వల్ల సభకు సంబందించి ఏ ఒక్క ఘటన జరగకపోవడం అదృష్టమని అన్నారు. నిన్నటి సభతో సత్తుపల్లి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపిందని, ఆ ఉత్సాహంతో ఎన్నికల్లో గెలుపొంది తీరుతామని అన్నారు. హైదరాబాద్ తర్వాత అంతలా అభివృద్ధి జరిగిన ప్రాంతం ఖమ్మం నగరం మాత్రమేనన్నారు. ఖమ్మం నగర అభివృద్ధిలో మంత్రి పువ్వాడ అజయ్ కృషి ఎనలేనిదన్నారు.

కొంతమంది నాయకులు బీఆర్ఎస్ పార్టీలో ఉంటే అప్పుడు పదికి 10 స్థానాలు ఎందుకు గెలవలేదన్నారు. వీళ్ళు ఎవ్వరూ కాంగ్రెస్ పార్టీలో లేని సమయంలో కాంగ్రెస్, టీడీపీ పార్టీలకు 9 స్థానాలు వచ్చాయన్నారు. ఖమ్మం జిల్లాకు కేసీఆర్ ఏ అన్యాయమూ చేయలేదని, కేవలం ఒక్క సీట్ ఇచ్చినా అభివృద్ధిలో మాత్రం ఖమ్మాన్ని ముందుంచారని పేర్కొన్నారు. సత్తుపల్లిలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తయిందన్నారు. సీఎం కెసిఆర్ సహకారంతో సత్తుపల్లిలో ఒక్క మట్టి రోడ్ లేకుండా చేశామన్నారు. గ్రామాల్లో 80 శాతం సిమెంట్ రోడ్లు నిర్మించామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 కి 10 సీట్లు బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని జోస్యం చెప్పారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎంఎల్సి తాతా మధు మాట్లాడుతూ 5వ తేదీన ఖమ్మం, కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే కేసీఆర్ సభను జయప్రదం చేయాలని కోరారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ నిన్న జరిగిన సత్తుపల్లి, ఇల్లందు ప్రజా ఆశీర్వాద సభలు విజయవంతమయ్యాయని, 5న జరిగే సభనూ జయప్రదం చేయాలని కోరారు. ఖమ్మం నియోజకవర్గం నుండి సుమారు లక్ష మంది కదిలి రావాలన్నారు.

**సభా వేదిక పరిశీలన**

ఈ నెల 5న ఖమ్మం ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాల గ్రౌండ్స్ లో జరుగనున్న సీఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభా ప్రాంగణాన్ని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీలు నామా నాగేశ్వర రావు, వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఎమ్మెల్సీ తాతా మధు ఇతర ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. ఈ మేరకు పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ అంతరాయం, పార్కింగ్, స్టేజ్, విఐపి గ్యాలరీ, వివిధ గ్యాలరీ లు తదితర అంశాలపై చర్చించారు.

# పోస్టల్ బ్యాలెట్ ప్రతిపాదనలు సకాలంలో సమర్పించాలి : కలెక్టర్ కె.శశాంక

**మహబూబాబాద్, నవంబర్.02(మనం ప్రతినిధి):-** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది అత్యవసర సేవ విభాగంలో విధులలో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రతిపాదనలు సకాలంలో సమర్పించాలని జిల్లా కలెక్టర్ %డ% ఎన్నికల అధికారి కె.శశాంక అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా ఎన్నికల అధికారి కె.శశాంక పోస్టల్ బ్యాలెట్ అంశం పై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ %డ% ఎన్నికల అధికారి కె.శశాంక మాట్లాడుతూ ప్రత్యక్షంగా ఓటు వేయడానికి వీలులేని వారికి మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఎన్నికల కమిషన్ కల్పించిందని అన్నారు. ఎన్నికల విధులలో ఉండే అధికారులు సిబ్బందికి, భారత ఎన్నికల కమిషన్ గుర్తించిన 13 రకాల అత్యవసర సేవలు రంగాలకు చెందిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇండియన్ రైల్వేస్ ఆర్టిసి ప్రెస్ ఇన్ఫర్మేషన్ దూరదర్శన్ ఆల్ ఇండియా రేడియో విద్యుత్ శాఖ వైద్య ఆరోగ్యశాఖ బిఎస్ఎన్ఎల్ , మీడియా, ఫైర్ సర్వీసెస్ మొదలగు అత్యవసర సేవ రంగాలకు చెందిన విధులు నిర్వహించే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేవారు పోలింగ్ కు పది రోజుల ముందు ఫామ్ 12 ద్వారా రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలని అన్నారు. ఎన్నికల పోలింగ్ విధులలో పాల్గొనే పోలింగ్ అధికారి ప్రిసైడింగ్ అధికారి, ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. అత్యవసర సేవ విభాగాలకు చెందిన వారు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన ఐదు రోజుల్లోపు ఫార్మ్ 12 డి సమర్పించి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం పొందాలని కలెక్టర్ తెలిపారు. ఆర్వో కార్యాలయాల్లో ప్రతిరోజు 12డి కి సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని అన్నారు.విధులలో ఉన్న సిబ్బందికి మాత్రమే పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని, ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకొని అధికారులు సంబంధిత పోస్టల్ బ్యాలెట్ ప్రతిపాదనలు సకాలంలో సమర్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు సుధాకర్, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి సుబ్బారావు, వరలక్ష్మి, నియోజకవర్గ అధికారులు నాగభవాని, అశోక్ పాల్గొన్నారు.